
డబ్ల్యూటీసీలో రికార్డు నమోదు చేసిన రవీంద్ర జడేజా




# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ పేజీలు : 8 సంపుటి : 13 - సంచిక 173 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ సోమవారం 04- 11 - 2024 వెల-2

## గ్రామాలలో మంచినీటికి కటకట..

# నీటి ట్యాంకులపై నిర్లక్ష్యం

- తాగునీటి కరువు ముంచుకొస్తుది
- నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్,
- కలుషిత నీటి వల్ల అనారోగ్యాలకు
- గురవుతున్న ప్రజలు,
- మరమ్మతులు మరిచిన అధికారులు

3లో



పాములపాడు నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్



# బీజేపీకి వ్యతిరేకంగా పోరు బాట!

కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వైసీపి వ్యతిరేకిస్తోందన్నారు విజయసాయి రెడ్డి. ముస్లింలకు ఉండాలని జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. దీనిపై తో పార్లమెంట్‌లో కొట్లాడుతామన్నారు. ముస్లింల హక్కులకు భంగం కలిగిస్తే సహించమని హెచ్చరించారు.

మాజీ సీఎం జగన్ ఎప్పుడూ ముస్లింలకు అండగా నిలుస్తారని అన్నారు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి. ముస్లిం సంప్రదాయాలకు విరుద్ధంగా వక్ఫ్ సవరణ బిల్లును వైసీపి వ్యతిరేకిస్తోందని అన్నారు. ఈ బిల్లును క్యాబినెట్ లో ప్రవేశపెట్టినప్పుడు టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 75 ప్రకారం ఏ మంత్రి విబేధించినా మంత్రి పదవికి రాజీనామా చేసి బయటకు రావాల్సి ఉంటుందని అన్నారు. కానీ ఈ బిల్లుని రామ్మోహన్ నాయుడు ఆమోదించారని అన్నారు.

**8 అంశాలను...**

వక్ఫ్ సవరణలో 8 అంశాలను వైసీపి వ్యతిరేకించిందని అన్నారు విజయసాయిరెడ్డి. వైసీపి తరఫున డీసెంట్ నోట్ కూడా ఇచ్చినట్లు చెప్పారు. ముస్లింల తరఫున వైసీపి ఎప్పుడూ నిలపడే ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఈనెల 11 నుంచి

# ఏపీ అసెంబ్లీ సమావేశాలు

- తొలి రోజు గవర్నర్ ప్రసంగం
- పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు
- 11 వ తేదీ ఉదయం 10 గంటలకు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం




## టెట్ ఫలితాలు విడుదల చేయనున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- అక్టోబరు 3 నుంచి 21 వరకు టెట్ నిర్వహించిన ఏపీ సర్కారు
- 3.68 లక్షల మంది హాజరు
- రేపు ఫలితాల విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

3లో



# డబ్బు కాదు.. మంచి ఆలోచన కావాలి: సీఎం

- విశాఖలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష
- ప్రాజెక్టులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం విశాఖలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రుషికొండపై గత ప్రభుత్వ హయాంలో నిబంధనలు ఉల్లంఘించి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనాలను చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా నాటి ప్రభుత్వ పెద్దల తీరును ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. అనంతరం చంద్రబాబు విశాఖ కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. మెట్రో రైల్, హైవేలు, పోర్టులు, పర్యాటకం, పరిశ్రమలు, అభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్వచ్ఛ ఏపీ దిశగా వేగంగా అడుగులు వేసేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులకు కీలక సూచనలు చేశారు. పంచగ్రామాల సమస్యలను అధికారులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. విశాఖలో రోడ్లపై ఎక్కడా గుంతలు ఉండటానికి వీలులేదని, ఎక్కడైనా గుంతల రోడ్లు ఉంటే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. పీ - 4 విధానంలో సంపద సృష్టిద్దామని, ఇందుకోసం డబ్బుకంటే మంచి ఆలోచనే ముఖ్యమని చంద్రబాబు పేర్కొన్నారు.

## 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశం కోసం ఆస్ట్రేలియా వెళ్లిన పురందేశ్వరి

- నేటి నుండి ఆస్ట్రేలియాలో 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సీపీసీ)
- సదస్సులో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లిన బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి
- మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, చట్టసభల్లో మహిళల ప్రాధాన్యం అంశాలపై చర్చించనున్న సీపీసీ

3లో




## జమిలీ ఎన్నికలపై విజయ్ పార్టీ సంచలన ప్రకటన



ప్రముఖ సినీ నటుడు విజయ్ తమిళిగా వెట్రి కగజం పార్టీతో రాజకీయాల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. ఇటీవలే తన మొదటి బహిరంగ సభకు కూడా లక్షలాది మంది ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. విజయ్ ఎంట్రీతో తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ప్రస్తుతం జమిలీ ఎన్నికల అంశం దేశవ్యాప్తంగా చర్చనీయాం శమవుతోంది. 2027లోనే జమిలీ ఎన్నికలు వచ్చే ఛాన్స్ ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో టీవీకి పార్టీ జమిలి ఎన్నికలతో పాటు పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది

**జమిలీకి మేం వ్యతిరేకం**

ఆదివారం చెన్నైలోని విజయ్ నేతృత్వంలో టీవీకే పార్టీ నేతల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో జమిలీ ఎన్నికలకు తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకమని విజయ్ ప్రకటన చేశారు. జమిలీ ఎన్నికలకు వ్యతిరేకంగా సమావేశంలో తీర్మానం చేశారు.

-మిగతా2లో

## బీసీ కులగణనపై తన నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

- కులగణనకు ప్రత్యేక కమిషన్ ఉండాలన్న ఆర్.కృష్ణయ్య
- కృష్ణయ్య విజ్ఞప్తిని పరిశీలించాలన్న తెలంగాణ హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలపై మంత్రివర్గ సహచరులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి




తెలంగాణలో బీసీ కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి నేడు తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, సంబంధిత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కులగణన అంశంలో తెలంగాణ హైకోర్టు తీర్పుపై ఈ సమావేశంలో చర్చించారు.

కులగణన కోసం ప్రత్యేక కమిషన్ వేయాలంటూ బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య కోరుతుండగా... కృష్ణయ్య విజ్ఞప్తిని వెంటనే పరిశీలించాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారంలోగా దీనిపై నిర్ణయం వెలువరించాలని స్పష్టం చేసింది.

2లో




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఇవాళ(ఆదివారం) ఉత్తర్వులు జారీ చేశారు. జీఓఆర్టీ నెంబర్ 1884 జారీ చేశారు. చెరుకూరి శ్రీధర్‌ను వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.

జి లక్ష్మీషాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. అభిషిక్త కిషోర్‌కు పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా అదరపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు వహించాలని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

వి సిఎండీ ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం సీఈవో పోస్టులకు తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఇన్‌చార్జిలను నియమించాలని వైద్యారోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వ యంత్రాంగం మీద పట్టు పెంచుకునే ప్రయత్నంలో భాగంగా ఈ బదిలీలు చేపట్టారు. చర్యల్లో భాగంగా ఇప్పటికే ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగిన విషయం తెలిసిందే.

తాజాగా ఈరోజు (శనివారం) మరికొంతమంది ఐపీఎస్‌లను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బలిజ ఉచిత వివాహ పరిచయ వేదిక



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 . పల్లె వెలుగు న్యూస్** :జి.వి.ఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక 30 వ ఉచిత వివాహ పరిచయ వేదికను నంద్యాల నందు శ్రీ గాయత్రీ దేవాలయం ప్రథమనంది నందు ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమము జి.వి. రమణ ఆధ్వర్యంలో బలిజ ఉచిత వివాహ వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది పాల్గొనడం జరిగింది . ఇది ప్రతి సంవత్సరము ఉచిత వివాహ వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని కొప్పుల సుబ్బారెడ్డి తెలియజేయడం జరిగింది. అలాగే బలిజ కాపు సేవా సమితి గౌరవ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ ఉచిత బలిజ వివాహ వేదిక ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉన్నది. ఎందుకనగా ఒక రూపాయి లేకుండా అందరికీ సహాయం చేయడం చాలా సంతోషంగా ఉన్నది. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు జ్వాల తిరుమలేశు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ పడకల సుబ్రహ్మణ్యం,గోపి మెడికల్ స్టోర్ అధినేత గోపి, రచయిత కొప్పుల ప్రసాదు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణ తోనే తైక్వాండో సాధన.

### గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన మాస్టార్ వెంకటేశ్వర్లు.



**బేతంచెర్ల నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్** కర్నూలు నగరం వెంకటేశ్వర నగర్ నందుగల విజేత ఉన్నత పాఠశాలలో అమోచ్యుర్ తైక్వాండో అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన హైయ్యర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో 70 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో రెడ్ -1.లో కె. మనశ్వణి,రెడ్ బెల్ట్ -ను వినయ్, దినేష్ మరియు దివ్యశ్రీ, బ్లూ - ను యశ్వంత్, గ్రీన్ -1ను పవనశ్రీ, రిషిక, గ్రీన్ కు,రోహన్,తనూశ్రీ లు ఎంపిక అయ్యారు. విద్యార్థులు చదువుతోపాటు, సాహస క్రీడాలను కుడా చాలా బాగా ప్రతిభ కనపరుస్తున్నారని మాస్టార్ బి. వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు.విద్యార్థులందరూ బ్లాక్ బెల్ట్ సాధించే లక్ష్యం గా సాధన చేయాలని, గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ నాగన్న తదితరులు పాల్గొన్నారని మాస్టార్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## కార్తీక మాసం సందర్భం గా భక్తులకు పోలీస్ వారి పలు సూచనలు

### -నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 . పల్లె వెలుగు న్యూస్** :కార్తీక మాసం సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవ పుణ్య క్షేత్రాలు అయిన శ్రీశైలం, మహానంది, అహోబిలం, యాగంటి, బోగేశ్వరం వద్ద ప్రతి ఆదివారం, సోమవారం లందు ప్రజల సౌకర్యార్థం, ప్రధాన కూడళ్ళు మరియు రహదారి ప్రాంతాల్లో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా పోలీస్ లచే ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు.

**వాహన డ్రైవర్ లకు, భక్తులకు సూచనలు**

? ఘాట్ రోడ్డులో వాహనాలను ఓవర్ టేక్ చెయ్యరాదు. ట్రాఫిక్ నిభందనలను (రోడ్డు భద్రతా నిభందనలు) తప్పనిసరిగా పాటించాలి.

? మోటార్ సైకల్ పై వెళ్ళే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలి.

? ఇతర భక్తులకు (వాహనదారులకు) అసౌకర్యం కల్గించేలా వాహనాలు పార్కింగ్ చేయరాదని, పోలీసు వారు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపాలి.

? వాహనాల పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చెయ్యరాదు.

? శ్రీశైలం పాతాళగంగ ఘట్ల దగ్గర స్నానం అనుసరించడానికి వచ్చే భక్తులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగినది.

? అపరిచితులకు మీ విలువైన వస్తువులు అప్పగించరాదు. పుణ్య స్నానాలు ఆచరించునప్పుడు ఈత రానివారు అప్రమత్తం గా ఉండాలి.

? చిన్నపిల్లలు తప్పిపోకుండా తల్లితండ్రులు జాగ్రత్త వహించాలి.

? పోలీస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడమైనది

? నిఘా కోసం సిసి కెమెరాలు కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడమైనది

? ట్రాఫిక్ క్రమబద్ధీకరణ నిరంతరం చేపట్టడం జరుగుతుంది

? ఫైర్ డిపార్ట్మెంట్ సేవలు అందుబాటు వుంచడమైనది

? అదనపు లడ్డూ కౌంటర్లు ఏర్పాటు చేయడమైనది

? పాతాళగంగ లో స్విమ్మర్స్ ఏర్పాటు చేయడమైనది.పై నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసు అదికారులు తెలియజేశారు.

# నంద్యాల లో ప్రారంభమైన జిల్లాస్థాయి కరాటే పోటీలు



### -ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి
### -కరాటే శిక్షణ విద్యార్థులకు స్వీయ రక్షణ కోసం అవసరం: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం ఆధ్వర్యంలో, ఆదివారం నంద్యాల రామక్రిష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి,టోర్నమెంట్ డైరెక్టర్ బాలకృష్ణ నిర్వహణలో నంద్యాల జిల్లా స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ

కరాటే శిక్షణ వలన విద్యార్థులలో క్రమశిక్షణ,ఏకాగ్రత ఇనుమడిస్తాయన్నారు.మార్షల్ ఆర్ట్స్ శిక్షణ వలన బాలల లో శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని అన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు.క్రీడాకారులు నిరంతరం సాధన చేసి తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటూ ఉండాలని కోరారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో ప్రభుత్వ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించడం



ప్రస్తుత పరిస్థితులలో ఎంతో అవసరం అన్నారు.

150 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ ,కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నూర్ భాషా, రామకృష్ణ, జోత్స్న,నాగేంద్ర, సుబ్బు, నవీన్, భరత్, జయచంద్ర, మనిషా రెడ్డి, రమణ, జాషువా, అఫ్జల్,ఉదయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్







### -రౌడీషీటర్లు,అనుమానిత ప్రాంతాలు,అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు
### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలోని అహోబిలం గ్రామం నందు,బండిఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిదిలోని బోదనం గ్రామం నందు,అవుకు పోలీసు స్టేషన్ పరిదిలోని గడ్డమేకల పల్లి గ్రామం నందు, బ్రాహ్మణకోట్కూర్ పోలీసు స్టేషన్ పరిదిలోని కోళ్ల బావాపురం గ్రామంలో ఆయా పోలీసు అదికారులు వారి సిబ్బంది సహకారంతో ఏక కాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానితులు, నేరచరిత్ర గలవారు ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన దృవపత్రాలు లేని సుమారు 39 మోటార్ సైకళ్ళు,03 ఆటోలు సీజ్ చెయ్యడం జరిగింది.మరియు 130 లిటర్ల నాటు సారాయి,36 మద్యం బాట్టిల్లు,30 కేజి

నెయ్యి స్వాదినం చేసుకోవడం జరిగింది.రౌడీషీటర్లు, సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అనుమానితుల ఇళ్ళల్లో దాడులు నిర్వహించారు.అహోబిలం , బోదనం, గడ్డమేకలపల్లి , కోళ్ల బావాపురం మెదలగు గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ఎలాంటి అల్లర్లు ,గొడవలు పాల్పడకుండా ఐకమత్యంతో ఉంటూ సత్ ప్రవర్తనతో మెలగాలని తెలియజేశారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంటే అటువంటి వారి సమాచారాన్ని అందించండి.వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యాక్రమంలో 05 ఇన్స్పెక్టర్ లు,12 మంది సబ్ ఇన్స్పెక్టర్ లు,100 మంది పోలీసు సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



### ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు: భవనాశి నాగ మహేష్

**వెలుగోడు - పల్లె వెలుగు న్యూస్** వెలుగోడు ఆర్యవైశ్యులు ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ అన్నారు.ఆదివారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నందు నిర్మించిన కళ్యాణమండపంను జిల్లా అధ్యక్షులతో పాటు సోదరుడు కాశీ అన్నపూర్ణ వాసవి ఆర్యవైశ్య వృద్ధాశ్రమం అధ్యక్షులు,నంద్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి శ్రీనివాస్ లు ప్రారంభించారు.ఆలయ కమిటీ అధ్యక్షులు బళ్లాని వెంకట సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ఆర్యవైశ్యులందరూ బాణ సంచాలతో, డప్పు వాయిద్యాలతో వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దాతల సహకారంతో నిర్మించడం సంతోషకరం అన్నారు. బళ్లాని వెంకట సత్యనారాయణ తో పాటు కమిటీ సభ్యులు కళ్యాణమండపం నిర్మించాలని కోరారు.తమ వంతు సహాయంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థకంగా కళ్యాణ మండపం నిర్మించడం జరిగిందన్నారు. నిరుపేద ఆర్యవైశ్య మహిళలకు కుట్టు మిషన్లు,గ్రైండర్లు జిల్లా సంఘం తరపున పంపిణీ చేస్తామన్నారు. అంతేగాక చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే యంత్ర పరికరాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. నిరుపేద ఆర్యవైశ్య మెరిట్ ఉన్న విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తామన్నారు. తల్లి,తండ్రిని కోల్పోయిన విద్యార్థులు ఎవరైనా ఉంటే జీరో నుంచి పీజీ వరకు వారు చదువుకునే గ్రామంలోనే ఉచితంగా చదివిస్తామన్నారు.ఈ 10 సంవత్సరాల కాలంలో నిరుపేద ఆర్యవైశ్యులకు సంబంధించి పది కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బళ్లాని వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మేము అడగంగానే కళ్యాణ మండపానికి



ముందుకు వచ్చిన భవనాశి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆర్యవైశ్యులు రుణపడి ఉంటారన్నారు.అనంతరం భవనాశి కుటుంబ సభ్యులను మండల ఆర్యవైశ్యులు గజమాల దుశ్యాలవలతో ఘనంగా సన్మానించారు.ఆర్యవైశ్యులు లాలం నరసయ్యను జిల్లా అధ్యక్షులు ఘనంగా సన్మానించారు.చిన్నారుల కోలాటంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు బచ్చు రాము,తాళ్లూరి సంజీవరాయ ప్రసాద్, లాలం నాగార్జున,నాగేళ్ల సుబ్రహ్మణ్యం, బొగ్గరపు లక్ష్మీనారాయణ,తలం రామ్మోహన్,శ్రీరామ్ నాగేశ్వరరావు, తాళ్లూరి రవి ప్రసాద్,తాళ్లూరి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**పల్లె వెలుగు న్యూస్ - వెలుగోడు :**

వెలుగోడు పట్టణ స్టార్ యూత్ అసోసియేషన్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది . ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మనిషికి మెడిసిన్ తో పాటు వ్యాయామం తప్పనిసరి అన్నారు. బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లు ప్రతిరోజు క్రమం తప్పకుండా మెడిసిన్ వాడాలన్నారు . తాము గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడానికి సహాయ సహకారాలు అందించిన స్టార్ యూత్ అసోసియేషన్, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్ దుర్గాప్రసాద్ ను డాక్టర్ హిందుమతిని స్టార్ట్ యూత్ అసోసియేషన్ సీఈవో హసన్ మరియు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రామలింగారెడ్డి జయరామిరెడ్డి, మక్బూల్ బాషా ,నసురుల్లా ఖాన్, సుల్తాన్ మోహిద్దీన్, శ్రీనివాసులు దృశ్యాలువలు పూలమాలలు మెమెంటోల తో ఘనంగా సన్మానించారు . ఈ వైద్య శిబిరానికి ప్రముఖ కెడం ప్రసాద్ హాస్పిటల్ నుండి బీపీ, షుగర్ వ్యాధి నిపుణులు కే



దుర్గాప్రసాద్ ఎండి, స్త్రీ ప్రసూతి వ్యాధి నిపుణులు, లాప్రోస్కోపీ, సంతాన సాఫల్య చికిత్స వైద్యురాలు ఎం హిందుమతి లు పాల్గొని పేషెంట్లకు పరీక్ష లు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 100 మంది పేషెంట్ పాల్గొని వైద్య సేవలు అందుకున్నారు.

## అంగన్ వాడి పోస్టులకు ఇంటర్వ్యూలు ..

ఐసిడిఎస్ ప్రాజెక్టు బనగానపల్లె పరిధిలోగల బనగానపల్లె మండలం అవుకు మండలం కోవెలకుంట్ల మండలంకు సంబంధించిన అంగన్ వాడి సహాయకురాలు ఆయా పోస్టులకు అప్లికేషన్ పెట్టుకున్న అభ్యర్థులకు ఈనెల 6 వ తేదీ డోన్ ఆర్డీవో రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు ఆర్డీవో రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ గారు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని సమయం ఉదయం 10 గంటలకు హాజరు కావాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ సంజామల మండలంలోని సంజామలలో సంబంధించిన అంగన్వాడీ కార్యకర్త మరియు అంగనవాడి సహాయకురాలు సంబంధించిన అప్లికేషన్ పెట్టుకున్న అభ్యర్థులు ఈనెల 7 వ తేదీ నంద్యాల ఆర్డిఓ కార్యాలయం నందు రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని తెలిపారు. దరఖాస్తు పెట్టుకున్న అభ్యర్థులు మాత్రమే హాజరుకావాలని ఆమె తెలిపారు. కార్యాలయం నుండి కాల్ లెటర్ పంపడం జరిగినదని అన్నారు. హాజరవుతున్న అభ్యర్థులు దరఖాస్తు లో జతపరిచిన సర్టిఫికెట్స్ అన్నియూ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ఆమె తెలిపారు. గర్భవతులు బాలింతలు మరియు చిన్నపిల్లల తల్లులు ఇంటర్వ్యూకు వచ్చినప్పుడు తోడు తెచ్చుకోవాలని తెలిపారు. డోన్ఆర్డిఓ కార్యాలయమునకు హాజరు కావలసిన అభ్యర్థులు వెంకటాపురం పలుకూరు-3 బనగానపల్లె భీమునిపాడు-1 ఆయా పోస్టులు డోన్ ఆర్డీవో కార్యాలయానికి హాజరుకావాలని ఆమె తెలిపారు.అలాగే నంద్యాల ఆర్డిఓ కార్యాలయమునకు హాజరు కావలసిన అభ్యర్థులు సంజామల-3 ఏడబ్ల్యుసి పోస్టు సంజామల -1ఏ డబ్ల్యు సి ఆయా పోస్ట్ , సంజామల-2 ఏడబ్ల్యుసి ఆయా పోస్ట్ నంద్యాల ఆర్డిఓ కార్యాలయమునకు హాజరుకావాలని సిడిపిఓ తెలిపారు .



## ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేశారు. తొలి రోజు గవర్నర్ ప్రసంగం ఉంటుంది. అదే రోజు ఉదయం 10 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగుస్తుంది.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్‌తో పాటు ప్రభుత్వం ఇతర బిల్లులను సభ ముందు ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కసరత్తు చేస్తున్నారు.

## టెట్ ఫలితాలు విడుదల చేయనున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

ఏపీలో టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) ఫలితాల విడుదలకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రేపు (నవంబరు 4) టెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు.

త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే టెట్ ఫలితాలు విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో గత నెల 3వ తేదీ నుంచి 21 వరకు ఆన్ లైన్ విధానంలో టెట్ నిర్వహించగా... 3.68 లక్షల మంది పరీక్షలకు హాజరయ్యారు.

టెట్ ఫలితాల విడుదల వాస్తవానికి నవంబరు 2నే జరగాల్సి ఉండగా... నవంబరు 4కి వాయిదా వేశారు. మంత్రి నారా లోకేశ్ కూడా అమెరికా పర్యటన ముగించుకుని రావడంతో, రేపు ఆయన చేతుల మీదుగానే ఫలితాలు విడుదల చేయనున్నారు.

## జమిలీ ఎన్నికలపై విజయ్ పార్టీ సంచలన ప్రకటన

నీట్ పరీక్షపై కూడా తాజాగా తీర్మానం చేశారు. మరోవైపు స్టాలిన్ ప్రభుత్వంపై కూడా విజయ్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చారని.. కులగణన ప్రక్రియ ఆలస్యంపై డీఎంకే తీరును తప్పుబట్టారు.

**హిందీకి చోటులేదు**

తమిళనాడులో ద్విభాషా సిద్ధాంతమే అమల్లో ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. హిందీ అమలుకు కూడా వ్యతిరేకంగా తీర్మానం చేశారు. ఎట్టి పరస్థితుల్లో కూడా హిందీ భాషకు తమిళనాడులో చోటు లేదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెత్తనం లేకుండా రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తని కల్పించాలని డిమాండ్ చేశారు.

అక్టోబర్ 27న విజయ్.. టీవీకే పార్టీ తొలి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రాజకీయ ప్రసంగం చేసారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల పోటీపై స్పష్టతం ఇచ్చారు. 2026లో జరగనున్న ఎన్నికల్లో టీవీకే అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని పేర్కొన్నారు. అలాగే ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని చెప్పారు. క్షేత్రస్థాయిలో చూసుకుంటే మహిళలకే తమ పార్టీలో ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరి విజయ్ ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది.

## 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశం కోసం ఆస్ట్రేలియా వెళ్లిన పురందేశ్వరి

ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సీపీసీ) జరుగుతోంది. ఈ క్రమంలో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) ఇండియా రీజియన్ స్టీరింగ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలి హోదాలో ఆ సదస్సులో పాల్గొనేందుకు బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్లారు.

ఈ సదస్సుకు 50 దేశాల నుండి ప్రతినిధులు హాజరు అవ్వనున్నారు. ప్రపంచంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, చట్టసభల్లో మహిళల ప్రాధాన్యం తదితర అంశాలపై సీపీసీలో చర్చిస్తారు. సదస్సు ముగిసిన తర్వాత ఎంపీ ఈ నెల 11న ఇండియాకు తిరిగి వస్తారు.

## బీసీ కులగణనపై తన నివాసంలో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

హైకోర్టు ఆదేశాలపై సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సహచరులతో చర్చించారు. హైకోర్టు ఆదేశాలపై రేపటిలోగా చర్యలు తీసుకోవాలంటూ, ప్రత్యేక కమిషన్ ఏర్పాటుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వెనుకబడిన కులాల గణనకు తమ ప్రభుత్వం నిబద్ధతో పనిచేస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఈసారి మంత్రి పొంగులేటిని టార్గెట్ చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి

### తెలంగాణకు కొత్త సీఎం వస్తారని ఇటీవల వ్యాఖ్యానించిన ఏలేటి
### తాజాగా, పొంగులేటికి పదవీగండం ఉందంటూ జోస్యం
### ఈడీ దాడుల కారణంగా పదవిని కోల్పోతారని వెల్లడి

ఇటీవల తెలంగాణ సీఎం పదవి మార్పు ఉంటుందని, కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణకు కొత్త సీఎంను నియమిస్తుందని వ్యాఖ్యానించి దుమారం రేపిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి... ఈసారి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టార్గెట్ చేశారు.

పొంగులేటికి త్వరలోనే పదవీ గండం తప్పదని అన్నారు. ఇటీవల ఈడీ దాడుల కారణంగా, పొంగులేటి పదవి కోల్పోతారని జోస్యం చెప్పారు. హన్మకొండలోని హంటర్ రోడ్డులో ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేడు మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో సీఎంకు, మంత్రులకు మధ్య సమన్వయం సత్సంబంధాలు లేవని విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా, ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి లేఖ రాయడం సరికాదని అన్నారు.





## గ్రామాలలో మంచినీటికి కటకట. నీటి ట్యాంకులపై నిర్లక్ష్యం

మండలం రుద్రవరం గ్రామంలో నీటి సమస్య రోజు రోజుకూ పెరుగుతోంది. చేతి పంపులు మరమ్మతులకు నోచుకోవడం లేదు. మంచినీటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తాగునీటి సమస్యను తీర్చేందుకు అధికారులు, పాలకులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో మంచి నీటి ట్యాంకులను నిర్మించినా గ్రామంలో మరమ్మతులకు అధికారులు నోచుకోవడం లేదు. గ్రామంలో పని చేయక నిరుపయోగంగా కన్పిస్తున్నాయి. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూలేందుకు సిద్ధంగా ఉన్నా వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. మంచినీటి ట్యాంకులు దాదాపు 30 సంవత్సరాలు పూర్తవుతుంది వాటిని నిర్మించి, 20 వేల లీటర్ల ట్యాంకును ఏర్పాటు చేసి వాటి ద్వారా వీధి వీధికి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేశారు. వాటిని 15 సంవత్సరాలు ఉపయోగంలో ఉంచారు. తరువాత వాటిని ఉపయోగించుకోవడంలో విఫలమై వాటిని పూర్తిగావదిలేశారు. దీనితో శిథిలావస్థకి గురై ఇప్పుడు భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఎప్పుడు పడిపోతుందో తెలియదు, ఎవరికి ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఆ ఓవర్‌హెడ్ ట్యాంక్ ప్రమాదకరంగా మారింది. అదేవిధంగా ఎస్సీ కాలనీలో కూడా ట్యాంక్ నిర్మించి కులాయి కలెక్షన్లు ఇచ్చారు. కొన్ని రోజులు కాలనీవాసులు సమృద్ధిగా నీరు వాడుకున్నారు. కొన్ని రోజులకు అధికారులు వాటిని పట్టించుకోవడం మానేశారు. ఇప్పుడు ఆ ట్యాంక్ కూడా శిథిలావస్థకు గురైంది. ట్యాంక్ పని చేయకపోవడంతో గ్రామంలో ట్యాంకులు అలంకార ప్రాయంగా మిగిలాయి.

మరమ్మతులకు గురైన వాటర్ ట్యాంకులకు మరమ్మతులు చేయించే అవకాశం ఉన్నా, ఎస్ఎస్ ట్యాంకుల పరిధిలో గ్రామాల్లో సంపులు, పైపులైన్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి నీటిని అందించే అవకాశం ఉన్నా అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఈ ఎస్సీ కాలనీలో వంద కుటుంబాలకు త్రాగడానికి ఒకే చేతి పంపు బోరు గత కొన్ని సంవత్సరాలు నుంచి కాలనీవాసులు త్రాగడానికి ఉపయోగించుకుంటున్నారు. అయితే కొన్ని రోజులుగా చేతిపంపు బోర్లు నీరు తాగవద్దని, ఆ నీరు కలుషితం అయ్యాయన్ని వాటిని తాగితే అనారోగ్యాలకు గురవుతారని గ్రామపంచాయతీ అధికారులు కాలనీ వాసులకు తెలిపారు. అప్పటినుండి వాటిలో ఉపయోగించుకోవడం లేదు, క్లోరినేషన్ చేయాల్సిన అధికారులు వాటిని పూర్తిగా పక్కన పెట్టారు.

**వణికిస్తున్న విష జ్వరాలు :** గత కొన్ని రోజులుగా గ్రామాల్లో టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో రోజు రోజుకూ ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతన్నాయి. విష జ్వరాలు సోకుతున్నాయనే ఆందోళనే ప్రజల్లో ఎక్కువగా కనబడుతోంది.



జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద జనం క్యూకడుతున్నారు.

పలు ప్రైవేట్ హాస్పిటల్లో పెద్దమొత్తంలో మలేరియా, టైఫాయిడ్ వైరల్ ఫీవర్ భారిన చికిత్స పొందుతున్నారు. న్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర అవస్థకు గురవుతున్నారు. జ్వరం, దగ్గు, ఒళ్ళు నొప్పులు, తలనొప్పితో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు పొందుతున్నారు. మరికొందరు తీవ్ర జ్వరం, కప్పంతో ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడడంతో ఆయా అసుపత్రులలో చికిత్సలు పొందుతున్నారు.

# బీజేపీకి వ్యతిరేకంగా పోరు బాట!

వక్ఫ్ బోర్డుకు ఎలా ఆదాయం పెంచాలో, ఎలా ఖర్చు పెట్టాలో అధికారం ఉంటుందని.. కానీ ఆ అధికారాలను తొలగించాలనే అంశాన్ని వ్యతిరేకిస్తున్నాం అన్నారు. కామన్ ఫండ్‌ని ఏడు నుంచి ఐదు శాతానికి తగ్గించడానికి కూడా వైసీపి వ్యతిరేకం అని స్పష్టం చేశారు.

**ఆ ఆరోపణలు తప్పు...**

రైల్వే శాఖకు 4.88 లక్షల హెక్టార్లకు పైగా భూమి ఉందని అన్నారు. ఆ భూముల్లో చాలా భాగం వక్ఫ్ బోర్డు ఆక్రమించుకుందంటూ కొందరు చేస్తున్న ఆరోపణలు తప్పు అని అన్నారు. కుట్రపూరితంగా వక్ఫ్ బోర్డు మీద ఈ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆరోపణలను వైసీపి ఖండిస్తోందని తేల్చి చెప్పారు. వక్ఫ్ బోర్డు భూములే 50% ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. 9.40 లక్షల ఎకరాల భూములు వక్ఫ్ బోర్డుకు ఉంటే అందులో 5 లక్షల ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయని అన్నారు. ఢిల్లీ, మహారాష్ట్రలో ఎక్కువ భూములను ఆక్రమించారని అన్నారు. ఆ ఆక్రమణదారులకే భూములను కట్టబెట్టాలనే నిర్ణయాన్ని వైసీపి వ్యతిరేకిస్తుందని అన్నారు.

**నాన్ హిందువులు విరాళాలు...**

ముస్లిం సంస్థలకు నాన్ హిందువులు విరాళాలు ఇవ్వకూడదన్న బిల్లును మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముస్లింలు ఇతరులకు విరాళం ఇవ్వవచ్చు, ఇతరులు మాత్రం వక్ఫ్ బోర్డుకు ఇవ్వకూడదనటం చాలాచాలా అన్యాయం అని అన్నారు. వక్ఫ్ బోర్డు సిఈవోగా గతంలో ముస్లింలే ఉండేవారని గుర్తు చేశారు. ఇప్పుడు నాన్ ముస్లింలు కూడా సీఈవోగా ఉండొచ్చని ఈ బిల్లులో నిర్ణయం తీసుకోవటాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం అని చెప్పారు. ముస్లింల హక్కులకు భంగం కలిగిస్తే మేము సహించం అని హెచ్చరించారు. జగన్ ఆదేశాలతో మేము ముస్లింల హక్కుల కోసం పోరాడతాం అని అన్నారు.

## మరీ ఇంత నీచమా

దివంగత రాజశేఖర రెడ్డి కుటుంబం బజారున పడింది. నిన్నటి దాకా వివేకానంద రెడ్డి హత్య నేపథ్యంలో కుటుంబంలో గొడవలు ఏర్పడగా, ఇప్పుడు ఆస్తుల వివాదం తెర మీదకు వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పదహారు మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వీరిలో కాసు బ్రహ్మానంద రెడ్డికి మినహా మిగతా అందరికీ పిల్లలు ఉన్నారు. చాలా మంది ముఖ్యమంత్రుల పిల్లలు ఎవరో, ఇప్పుడేం చేస్తున్నారో, ఎక్కడ ఉంటున్నారో కూడా చాలా మందికి తెలియదు. మాజీ ముఖ్యమంత్రుల పిల్లల్లో ఒక్క జగన్మోహన్‌రెడ్డి మాత్రమే రాజశేఖర రెడ్డి వారసత్వంతో ముఖ్యమంత్రి కాగలిగారు. అదే సమయంలో రాజశేఖర రెడ్డి కుటుంబంలో మరే ఇతర మాజీ ముఖ్యమంత్రుల ఇళ్లలో జరగని విధంగా గొడవలు కూడా తార స్థాయికి చేరాయి. అధికారంతో పాటు సంపద కూడా పోగవడంతో పంపకాల్లో వివాదం ఏర్పడింది. అటు అధికారంలోనూ, ఇటు సంపద పంపిణీలోనూ అన్న జగన్మోహన్‌రెడ్డి తనకు న్యాయం చేయలేదన్న ఆవేదనతో చెల్లి షర్మిల రాజకీయంగా వేరు కుంపటి పెట్టుకున్నారు. ఏ పార్టీని అంటిపెట్టుకొని రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారో ఆ పార్టీ తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేదని ఆగ్రహించి జగన్‌రెడ్డి సొంత పార్టీ పెట్టుకొని ముఖ్యమంత్రి కాగా, చెల్లి షర్మిల తన తండ్రి నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకే రాష్ట్ర అధ్యక్షురాలిగా ఇప్పుడు ఉన్నారు. ఈ నేపథ్యంలో వారి మధ్య ఉన్న ఆస్తుల వివాదం తెర మీదకు వచ్చింది. తాను ఆశించిన రాజ్యసభ పదవి లభించి ఉంటే అన్నతో షర్మిల విభేదించి ఉండేవారు కాదు. వైసీపీలో తన పాత్ర లేకుండా పోవడానికి వదిన భారతి కారణం అన్నది షర్మిల భావన! అదే సమయంలో రాజశేఖర రెడ్డి సొంత తమ్ముడైన వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాశ్ రెడ్డికి జగన్ దంపతులు వత్తాసు పలకడం కూడా రాజశేఖర రెడ్డి కుటుంబంలో విభేదాలు భగ్గుమనడానికి ప్రధాన కారణమైంది. ఇప్పుడు అన్నాచెల్లెళ్ల మధ్య ఆస్తుల వివాదం కూడా వచ్చిపడింది. దీంతో రాజశేఖర రెడ్డి భార్య శ్రీమతి విజయలక్ష్మి నోరు విప్పాల్సి వచ్చింది. కుటుంబ ఆస్తులలో జగన్, షర్మిలకు సమాన హక్కు ఉందని, అలా ఉండాలన్నది రాజశేఖర రెడ్డి ఆజ్ఞ అని ఆమె బహిరంగ లేఖ ద్వారా తేల్చి చెప్పారు. రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆస్తుల విషయంలో గానీ, మరే విషయంలో గానీ ఏమనుకున్నదీ చెప్పగలిగే సజీవ సాక్ష్యం విజయలక్ష్మి మాత్రమే. అయితే విజయలక్ష్మి చెప్పిన విషయాలతో జగన్మోహన్‌రెడ్డితో పాటు ఆయనకు మద్దతు ఇస్తున్న వారు విభేదిస్తున్నారు. సోషల్ మీడియాలో పలువురు పోస్టులు, వీడియోల రూపంలో జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచారు. ఆస్తుల్లో వాటా ఉన్న మాట నిజమైతే షర్మిలపై కేసులు ఎందుకు లేవు? ఉమ్మడి ఆస్తులైతే ఎంఓయూ అవసరం ఏమిటి? వంటి ప్రశ్నలను లేవనెత్తడంతో పాటు షర్మిలను విలన్‌గా ప్రొజెక్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. తాజా ఎన్నికల్లో చిత్తుగా ఓడిన తర్వాత కూడా జగన్‌రెడ్డికి మద్దతుగా సోషల్ మీడియాలో అంతమంది నిలబడడం ఆశ్చర్యంగా ఉంది. దీన్నిబట్టి వారందరినీ జగన్‌రెడ్డి బాగా సంతృప్తిపరుస్తున్నట్టు భావించాలి. రాజశేఖర రెడ్డి భార్యగా, కుటుంబ పెద్దగా విజయలక్ష్మి చెప్పిన అంశాలతో కూడా జగన్ మద్దతుదారులు విభేదించడం ఆశ్చర్యం కలిగించింది.

అప్పట్లో ఏమి జరిగిందో చెప్పగలిగే అర్హత విజయలక్ష్మికి కాక మరెవరికి ఉంటుంది? రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడు, తర్వాతా ఏం జరిగిందో ఆమెకు తెలియకుండా ఎలా ఉంటుంది? అయినా విజయలక్ష్మి చెబుతున్న దాంట్లో వాస్తవం లేనట్టుగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ ఆస్తులు ఎలా వచ్చాయి? అవి అక్రమ ఆస్తులా? సక్రమ ఆస్తులా? అన్న అంశాలు మరుగున పడిపోయాయి. అన్న, చెల్లెలు ఏ ఆస్తుల కోసం గొడవ పడుతున్నారో ఆ ఆస్తులన్నీ అక్రమ సంపాదన అంటూ సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసి జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా చార్జిషీట్లు కూడా దాఖలు చేశాయి. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే క్విడ్ ప్రో కో అనే పదం ప్రాచుర్యంలోకి వచ్చింది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్‌రెడ్డి అంతులేని సంపదను పోగేసుకున్నారని, పలు కంపెనీలు ఏర్పాటు చేశారని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. ఇందులో నిజం ఉందా? లేదా? అన్నది న్యాయస్థానంలో తేలాల్సి ఉంది. వ్యవస్థలను, వ్యక్తులను ప్రభావితం చేస్తుండటం వల్ల సదరు కేసులు విచారణకు నోచుకోకుండా మూలుగుతున్నాయి. జగన్‌రెడ్డి నిజంగానే అనితర సాధ్యమైన తెలివితేటలతో సదరు ఆస్తులను సమకూర్చుకొని ఉంటే విచారణలో జాప్యం జరగకుండా సహకరించి తాను నిర్దోషినని రుజువు చేసుకుంటే ఏ గొడవా ఉండదు. అలా జరగడం లేదంటేనే అనుమానాలు బలపడుతున్నాయి. వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో కూడా ఇదే జరుగుతోంది. ఈ కేసు విచారణ జరిగే అవకాశం కనుచూపు మేరలో కనిపించడం లేదని హైకోర్టు న్యాయమూర్తి స్వయంగా వ్యాఖ్యానించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో అక్రమాస్తులో, సక్రమాస్తులో నిర్ధారణ కాని ఆస్తుల పంపకాలపై అన్నాచెల్లెళ్ల మధ్య విభేదాలు రాజుకున్నాయి. ఆస్తి పంపకాలలో కూతురికి అన్యాయం జరగడాన్ని జీర్ణించుకోలేని విజయలక్ష్మి నోరు విప్పారు.

**అపార్థం చేసుకోవద్దు పెద్దమ్మా..** ఇప్పుడు విజయలక్ష్మి లేఖలోని అంశాల విషయానికి వద్దాం. ఆస్తులు ఎలా పంచుకోవాలో రాజశేఖర రెడ్డి స్పష్టంచేశారని విజయలక్ష్మి చెబుతున్నందున అలా ఎలా? అని అడిగే అర్హత ఇతరులకు, ముఖ్యంగా జగన్ మద్దతుదారులకు ఉండదు. షర్మిల వాదనలో పస లేదని రాజశేఖర రెడ్డి తోడల్లుడైన వైవీ సుబ్బారెడ్డి, అప్పటి ఆడిటర్, అవినీతి కేసుల్లో ఏ%-%2గా ఉన్న విజయసాయి రెడ్డితో జగన్‌రెడ్డి చెప్పించడంతో విజయలక్ష్మి రంగప్రవేశం చేశారు. ఇదీ నిజం అంటూ బహిరంగ లేఖ రాశారు. అయినా సోషల్ మీడియాలో జగన్ మద్దతుదారులు విజయలక్ష్మిపై కూడా ప్రశ్నలు సంధిస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారి పిల్లలు ఎవరూ కూడా ఇలా ఆస్తుల కోసం కొట్టుకోలేదన్న విషయాన్ని జగన్ మద్దతుదారులు విస్మరిస్తున్నారు. విజయలక్ష్మి లేఖ తర్వాత ఆస్తుల్లో షర్మిలకు సమాన హక్కు ఉన్న పక్షంలో ఎంఓయూ రాసుకోవాల్సిన అవసరం ఏమి వచ్చిందని వైసీపీ నాయకులు కూడా ప్రశ్నిస్తున్నారు. మామూలుగా అయితే ఇందులో లాజిక్ ఉంది. ఎంఓయూ అవసరం ఏమిటో తెలియాలంటే రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఏమనుకున్నారో, ఏం జరిగిందో తెలుసుకోవాలి. ముందుగా విజయలక్ష్మి తన లేఖలో పేర్కొన్న విషయాలు నిజం కాని పక్షంలో వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి వాటిని ఎందుకు ఖండించలేదో చెప్పాలి. ఎందుకంటే విజయలక్ష్మి చెప్పినవన్నీ అక్షర సత్యాలని ఆ ఇద్దరికీ తెలుసు. అందుకే వారు అబద్ధాలు చెప్పారని విజయలక్ష్మి అన్నప్పటికీ నోరు మెదపడం లేదు. షర్మిలకు వ్యతిరేకంగా, జగన్‌కు అనుకూలంగా వైవీ సుబ్బారెడ్డి విలేఖరుల సమావేశం పెట్టిన తర్వాత.. ఆయన కుమారుడు విజయలక్ష్మి వద్దకు వెళ్లి 'మా నాన్నను అపార్థం చేసుకోవద్దు పెద్దమ్మా. జగన్ వద్ద మేం జీతగాళ్లం మాత్రమే. మమ్మల్ని అర్థం చేసుకోండి' అని చెప్పుకొన్నారు. ఇది నిజమో కాదో జగన్ మద్దతుదారులు తెలుసుకోవాలి. దీన్నిబట్టి ఎవరు చెబుతున్నది నిజమో? ఎవరి పక్షాన ధర్మం ఉందో? ఎవరు న్యాయం చేయాలనుకుంటున్నారో? ఎవరు అన్యాయం చేస్తున్నారో స్పష్టమవుతుంది.

**సాయీ.. బిడ్డకు అన్యాయం జరగొద్దు!**

రాజశేఖర రెడ్డి జీవించి ఉన్నప్పుడే ఆస్తుల పంపకం ఎందుకు జరగలేదన్నది ఇప్పుడు కీలకం. వాస్తవానికి 2004కు ముందు రాజశేఖర రెడ్డికి ఉన్న ఆస్తులను జగన్, షర్మిల మధ్య పంచారు. తంటా అంతా 2004లో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సమకూరిన ఆస్తుల విషయంలోనే. అధికారాన్ని అడ్డుపెట్టుకొని నెలకొల్పిన కంపెనీలు, సమకూర్చుకున్న ఆస్తులు జగన్‌రెడ్డి పేరు మీదనే ఎందుకున్నాయో ఆడిటర్‌గా ఉన్న విజయసాయి రెడ్డికి తెలుసు. ఒక దశలో విజయసాయి రెడ్డిని రాజశేఖర రెడ్డి పిలిపించుకొని 'సాయీ.. ఆస్తులు, కంపెనీలు అన్నీ జగన్‌రెడ్డి పేరు మీదనే ఎందుకు ఏర్పాటు చేస్తున్నావు? మా షర్మిల పరిస్థితి ఏమిటి? ఆమెకు కూడా సమానంగా వాటా ఉండాలి. నా భార్య విజయలక్ష్మి పేరిట ఆస్తులు ఏమీ వద్దు' అని ఆయన స్పష్టంచేశారు. దీనికి విజయసాయి రెడ్డి బదులిస్తూ 'ఇప్పుడు ఆస్తులు, కంపెనీలు షర్మిల పేరు మీదకు బదిలీ చేస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. మొత్తం ఆస్తులు జగన్ పేరిట ఉన్నప్పటికీ అన్న జగన్ తన చెల్లి షర్మిలకు గిఫ్ట్‌గా ఎప్పుడైనా ఇవ్వవచ్చు' అని చెప్పడంతో 'అదేదో జాగ్రత్తగా చూడు. నా బిడ్డకు అన్యాయం జరగకూడదు' అని రాజశేఖర రెడ్డి స్పష్టంచేశారు. ఇది నిజమో కాదో విజయసాయి రెడ్డి, జగన్‌రెడ్డి చెప్పాలి. ఈ నేపథ్యంలోనే ఆస్తుల్లో పిల్లలు ఇద్దరికీ సమాన హక్కు ఉండాలన్నది రాజశేఖర రెడ్డి ఆజ్ఞ అని విజయలక్ష్మి తన లేఖలో స్పష్టంచేశారు. మనవళ్లు, మనవరాళ్లకు కూడా ఆస్తుల్లో సమాన హక్కు ఉండాలని రాజశేఖర రెడ్డి భావించేవారు. 2019లో అధికారంలోకి వచ్చే వరకు తల్లీ చెల్లితో జగన్‌రెడ్డి సఖ్యతగానే ఉన్నారు. ఆస్తుల పంపకాల ప్రస్తావన తేలేదు. ముఖ్యమంత్రి కాగానే ఆస్తులు పంచుకుందాం అన్న ప్రతిపాదన జగన్‌రెడ్డి తెర మీదకు తెచ్చారు. సదరు ఆస్తుల్లో షర్మిలకు వాటా లేని పక్షంలో పంపకాల ప్రస్తావనను జగన్ ఎందుకు తెచ్చారో, ఎంఓయూ ఎందుకు రాశారో చెప్పాలి కదా! రాజశేఖర రెడ్డి ఆజ్ఞ మేరకు షర్మిలకు సమాన హక్కు ఉన్నప్పటికీ ఆస్తుల్లో 40 శాతం మాత్రమే ఇస్తానని జగన్ ఎందుకు అడ్డం తిరిగారు? ఆస్తులను 55:45 శాతం నిష్పత్తిలోనైనా పంచమని విజయలక్ష్మి ప్రతిపాదించినా జగన్‌రెడ్డి అంగీకరించలేదు. దీంతో విధిలేని పరిస్థితుల్లో 40 శాతం వాటాకే షర్మిల అంగీకరించాల్సి వచ్చింది. అప్పట్లో ఆ కుటుంబంలో ఏం జరిగిందో తెలుసుకొనే ప్రయత్నం చేయకుండానే పేటీయం బ్యాచ్‌తో పాటు జగన్‌రెడ్డి మద్దతుదారులుగా ఉంటున్న ఉన్మాద మూక విజయలక్ష్మి, షర్మిలను సోషల్ మీడియాలో బండ బూతులు తిడుతున్నారు. జగన్‌రెడ్డి అతి మంచితనం వల్ల ఈ సమస్య వచ్చిందని విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి వంటి వారు చెప్పడం వినడానికి కూడా రోతగా ఉంది.

**ఆ రెంటిపైనే ప్రేమ!** జగన్‌రెడ్డికి నిజంగానే అంత వ్యాపార దక్షత ఉండి ఉంటే 2004కు ముందు కొత్త కంపెనీలు ఎందుకు ప్రారంభించలేదన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలి కదా! ఇబ్బడిముబ్బడిగా కంపెనీలు ఏర్పాటు కావడం, వాటిల్లోకి ఎవరెవరో పెట్టుబడులు పెట్టడం వెనుక చిదంబర రహస్యం చిత్రగుప్తుడు విజయసాయి రెడ్డికి తెలియదా? ఆస్తుల్లో వాటా ఉండి ఉంటే షర్మిలపై కేసులు ఎందుకు లేవో చెప్పాలి? అని ప్రశ్నిస్తున్న వారికి విజయసాయి రెడ్డే సమాధానం చెప్పగలరు. రాజశేఖర రెడ్డి కోరుకున్నట్టు సగం ఆస్తులను షర్మిల పేరిట విజయసాయి రెడ్డి ఏర్పాటు చేసి ఉంటే ఆమెపై కూడా కేసులు పెట్టి ఉండేవారు. జగన్‌రెడ్డి నిజంగా అంత మంచివాడైతే తుచ్ఛమైన ఆస్తుల కోసం రక్తం పంచుకుపుట్టిన చెల్లితో గొడవలకు దిగుతారా? సొంత తల్లి పైనే కోర్టుకు ఎక్కుతారా? కనీస వాస్తవాలు తెలుసుకోకుండా జగన్‌రెడ్డికి మద్దతుగా మాట్లాడిన వారు ఇప్పుడు తలలు ఎక్కడ పెట్టుకుంటారు? సొంత తల్లి, చెల్లికి వ్యతిరేకంగా రోత మీడియాలో అడ్డమైన రాతలు రాయిస్తున్న జగన్‌రెడ్డి మంచివాడా? తన భార్యను కూడా బజారుకు ఈడుస్తారని తెలిస్తే రాజశేఖర రెడ్డి రోత మీడియా ఏర్పాటుకు అంగీకరించి ఉండేవారు కారు. జగన్‌రెడ్డికి రెండు విషయాల మీదనే ప్రేమ ఉంటోంది. ఒకటి అధికారం, రెండవది సంపద. ఇప్పుడు భార్య భారతి మీద కూడా అపరిమితమైన అనురాగం ఏర్పడింది.

# త్వరలో నూతన పెన్షన్ల పంపిణిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత రొద్దంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజలో పాల్గొన్న మంత్రి సవిత ఎన్టీఆర్ తోనే బడుగులకు రాజ్యాధికారం



## మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటులి మండల కేంద్రాల్లో టీడీపీ కార్యాలయాల నిర్మాణం మంత్రి సవిత



**అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్** త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆదివారం రొద్దం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. అటువంటి సమయంలో అన్న ఎన్టీ రామారావు... తెలుగుదేశ పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ ఛైర్మన్లగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్అవకాశమిచ్చారన్నారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. బడుగుల బాంధవుడైన అన్నఎన్టీఆర్ విగ్రహానికి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో తన జన్మధన్యమైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన తనలాంటి వారెందరికో రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజక వర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. టీడీపీ పార్టీ కార్యాలయాలను కూడా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**త్వరలో నూతన పింఛన్లు మంజూరు**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. ఉచిత ఇసుక, మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్ల పథకాలను సీఎం చంద్రబాబునాయుడు ఇప్పటికే శ్రీకారం చుట్టారన్నారు. వృద్ధులకు, వితంతవులకు రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6వేలకు పెన్షన్లు పెంచారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన నిమిత్తం మెగా డీఎస్సీ నిర్వహణకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. రూ.860 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమానికి శనివారం నుంచి చేపట్టామన్నారు. రూ.25 కోట్లకుపైగా నిధులతో నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. రొద్దం మండలంలో ఎంజేపీ స్కూల్ ను రూ.22.50 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో రొద్దం మండల ఎంజేపీ స్కూల్ అప్పటి ఎమ్మెల్యే పార్థసారథి అనుమతులు, నిధులు తీసుకొచ్చారన్నారు. తరవాత వచ్చిన జగన్ పట్టించుకోకపోవడంతో, ఆ నిర్మాణంనిలిచిపోయిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా



వెంటనే ఆయన నిధులు మంజూరు చేశారని కొనియాడారు. ను గత ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరస్తూ సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నూతన పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తామని వెల్లడించారు.

**మీ నమ్మకాన్ని పెంచేలా పనిచేస్తా**

టీడీపీ సభ్యత్వ నమోదులో జిల్లాలో పెనుకొండ నియోజక వర్గాన్ని ముందుంజలో ఉండేట్లు కార్యాకర్తలందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ అధినాయకత్వం పనిచేస్తోందన్నారు. రూ.100ల సభ్యత్వానికి రూ.5 లక్షల ప్రమాద బీమా ఇచ్చేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. రొద్దమంటేనే...టీడీపీఅని...టీడీపీ అంటే రొద్దమని అన్నారు. గత ఎన్నిల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిపించిన పెనుకొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు గారు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి లక్ష్యంగా హైందవ శంఖారావం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 .పల్లె వెలుగు న్యూస్** :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా దేవాలయ పవిత్రతపై నెలకొన్న ఆందోళనకర పరిస్థితుల దృష్ట్యా 5 జనవరి 2025 నాడు విజయవాడ కేంద్రంగా హైందవ శంఖారావం పేరుతో లక్షలాది మందితో శక్తి ప్రదర్శన ఉద్యమాన్ని చేపట్టనున్నట్టు హైందవ శంఖారావం రాష్ట్ర కో కన్వీనర్ యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా నంద్యాల విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆర్.ఎస్.ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ హిందూ సంఘాల నాయకులు చంద్ర మౌళీశ్వర రెడ్డి , కిషోర్ , నీలకంఠం , అభిరుచి మధు , కాశీభట్ల శివ ప్రసాద్ , మాధవ రెడ్డి , రాం ప్రసాద్ , రామాంజనేయులు మరియు జిల్లాలోని వివిధ మండలాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెడీమేడ్ దుకాణదారులకు హెల్త్ కార్డులు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 ..పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందలి పిఏవిగ్రూప్ స్టీల్ దుకాణం నందు ఆదివారం నంద్యాల రెడీమేడ్ మర్చంట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పబ్బతి వేణుగోపాల్ ,అధ్యక్షుడు గద్వాల నరసింహ రాజులు హెల్త్ కార్డులను ఆవిష్కరించారు .అనంతరం రెడీమేడ్ దుకాణం యజమానులకు హెల్త్ కార్డులను గౌరవాధ్యక్షుడు పబ్బతి వేణుగోపాల్ పంపిణీ చేశారు. నంద్యాల రెడీమేడ్ అసోసియేషన్ కార్యాలయం సంవత్సరం కాలం పాటు మెయింటెన్స్ కొరకు 60 వేల రూపాయల నగదును ట్రెజరర్ కి పబ్బతి వేణుగోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల నరసింహ రాజు మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులలో ఈ హెల్త్ కార్డును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. రెడీమేడ్ దుకాణదారుల కోసం గౌరవ అధ్యక్షులు పబ్బతి వేణుగోపాల్ ,సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ అధినేత మారుతి, మరికొందరు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల సహకారంతో హెల్త్ కార్డులను అందించగలిగామని సహాయ సహకారాల అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గౌరవాధ్యక్షులు పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రెడీమేడ్ దుకాణదారులు కలిసికట్టుగా ఉండి ఐక్యతతో వారి అభివృద్ధికి, ఆరోగ్యానికి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, అసోసియేషన్ కమిటీ లీడర్ రాఘవేంద్ర, కమిటీ మెంబర్లు విజయ్ కుమార్ ,మహేష్, రిచ్ బై దుకాణం యజమాని సుబ్రహ్మణ్యం, బ్యాచిలర్స్ దుకాణ యజమాని మల్లి, శ్రీకృష్ణ డ్రెస్సెస్ యజమాని కృష్ణ ,ప్రణీత డ్రెస్సెస్ యజమాని మోహన్ పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా వినతుల స్వీకరణ

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 .పల్లె వెలుగు న్యూస్** :ఈ నెల 04వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 04వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం నకు రెండు లక్షలు విరాళం అందజేసిన గుండం బ్రదర్స్...


బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో వడ్డేపేట కాలనీలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం కొరకు గుండం బ్రదర్స్ గుండం శేషిరెడ్డి గుండం భాస్కర్ రెడ్డి గుండం నాగేశ్వరరెడ్డి గుండం అర్జున్ రెడ్డి లు రెండు లక్షల రూపాయలు ఆదివారం విరాళంగా ఇవ్వడం జరిగింది గ్రామం వడ్డెర సంఘం సభ్యులు విరాళం ఇచ్చిన గుండం బ్రదర్స్ వారికి వారి కుటుంబాలకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి మాట్లాడుతూ పలుకూరు గ్రామంలో వడ్డేపేట కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం జరుగుతున్నందుకు రెండు లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# జాతీయ చిత్ర కళాప్రదర్శనలో కోటేష్ కు ప్రథమ బహుమతి



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 . .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు అంతర్జాతీయ అవార్డ్ గ్రహీత కళారత్న చింతలపల్లి కోటేష్ వేసిన దేవసుర చిత్రాన్ని మొదటి స్థానం లో ప్రథమబహుమతి కింద చిత్రకళా భారతి అవార్డ్" వచ్చింది." ఒంగోలు లోని కళాయజ్ఞ సృష్టి ఆర్ట్ అకాడమీ వారు "ప్రాచీన భారత్ అనే అంశం పెయింటింగ్ పోటీలు, చిత్రకళాప్రదర్శన నిర్వహించారు.బంగోలులోని డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ భవన్ లో నవంబర్3 వ తేది ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. ఈ ప్రదర్శన పోటీలోకు వంద మంది చిత్రకారులు పాల్గొని వారు వేసిన చిత్రాలు ప్రదర్శనలో పెట్టారు. అందులో చింతలపల్లి కోటేష్ వేసిన దేవపుర చిత్రన్నికి ఎంతో ప్రతిష్ట్వా చిత్రకళాభావతి అర్డ్ వచ్చింది. ఈ అవార్డ్ క్రింది రూ. 10,116, పది వేల నూట పదహర్లు, మెమెంట్ ఇచ్చి ఘనంగ స్కరించారు. ఈ ఆవార్డు ప్రసిద్ధ చిత్రకారాలు శేష బ్రహ్మం , తిమ్మిరి రవీంద్ర, ప్రముఖరముత



సుబ్బు తదితులు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ ప్రదర్శనలో ఒరిస్సా, తమిళ నాడు, తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్, బెంగుళూరు చాల మంది చిత్ర కారులు పాల్గొన్నరు. సుంకన్న, ఓబులేసు, రాముడు యాదవ్, రాముడు, వాసు, వరసంహ, కిషోర్, మహేష్ తదితరులు కోటేష్ ను అభినందించారు.

# చోరీ కేసులో ముద్దాయిలు అరెస్ట్

## 12 లక్షలు విలువగల సీసీ చోరీ సొత్తు స్వాధీనం

## -నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైమ్ . నవంబర్ 03 . .పల్లె వెలుగు న్యూస్** :చోరీ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేసి 12 లక్షలు విలువగల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18.09.2024 వతేదీన ఉదయం 10.00 గంటల సమయంలో నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం, గోవిందపల్లి గ్రామానికి చెందిన బద్రి శ్రీనివాసులు, తండ్రి లేట్ నరసింహుడు, వయస్సు 50 సం,,రాలు అను వ్యక్తి మరియు వారి కుటుంబ సభ్యులు వారి వారి పనుల మీద బయటకు వెళ్ళారు.ఆ తర్వాత మద్యాహన్నము సుమారు 1.00 గంటకు పొలం నుండి తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటికి వేసి ఉన్న తాళం, ఇంటిలో బీరువా పగలగొట్టబడి ఉండి బీరువాలో ఉన్న 1) ఒక బంగారు తాళిబొట్టు చైను బరువు సుమారు 2 వా తులాలు, 2) ఒక బంగారు నెక్లెస్ బరువు సుమారు 2 తులాలు, 3) బంగారు కమ్మలు, మాటీలు మరియు జుమికీలు మొత్తం బరువు సుమారు 1 వా తులాలు, 4) ఒక బంగారు ఉంగరం బరువు సుమారు వా తులాలు మొత్తం బంగారు సామగ్రి బరువు సుమారు 6 వా తులాలు మరియు బిరువా లో ఉన్న నగదు %=౦%. 1,50,000/- బంగారు మరియు నగదు ల మొత్తం విలువ %=౦%: 3,90,000/- ను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించుకొని పోయినారు అని శిరివెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దాని పైన కేసు నమోదు చేశారు.ఆ తర్వాత ఫిర్యాది మరియు వారి కుటుంబ




సభ్యులు పై వాటితో పాటుగా ఇంటిలో చీరల క్రింద దాచుకున్న నగదు డబ్బులు %=౦%. 7,80,000/- కూడా కనబడలేదు అని, ఆ దొంగలించబడిన మొత్తం విలువ %=౦%.11,70,000/- అని తెలిపినారు. నంద్యాల జిల్లా, నంద్యాల టౌన్ లో నూనెపల్లి-శ్రీనివాస సెంటర్ కు వెళ్ళు రోడ్డులో ఫైర్ ఆఫీస్ కు ఎదురుగా ఉన్న స్టైల్ వద్ద పై కేసులో నిందితుడు పగిడి నరసింహ, వయస్సు 19 సం,,రాలు, తండ్రి ఓబులేష్, ఎస్సీ కాలనీ, గోవిందపల్లి గ్రామం, శిరివెళ్ల మండలం అరెస్ట్ చేసి

ఒక బంగారు తాళిబొట్టు చైను బరువు సుమారు 2 వా తులాలు,ఒక బంగారు నెక్లెస్ బరువు సుమారు 2 తులాలు,బంగారు కమ్మలు, మాటీలు మరియు జుమికీలు కలిపి మొత్తం బరువు సుమారు 1 వా తులాలు,ఒక బంగారు ఉంగరం బరువు సుమారు వా తులాలు,మొత్తం బంగారం 6 వా తులాలు వాటి మొత్తం విలువ %=౦%: 2,40,000/-చోరీ డబ్బులతో కొనుగోలు చేసిన 3 సెల్ ఫోన్ లు వాటి విలువ %=౦%. 1, 20,000/- ,నగదు మొత్తం %=౦%. 7, 80, 000/-,స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు మొత్తం విలువ- రూ. 11,40,000/- ఉంటుందన్నారు.నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా పై కేసు ను ఛేదించిన సిబ్బందిని అభినందించారు.



# దేవనగర్ భాష ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 . .పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల వైఎస్ఆర్సిపి నాయకుడు దేవనగర్ భాష కు కాలు ప్యాక్చర్ కావడంతో ఆదివారం నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వారినివాసంలో భాషను ప్రమర్శించడం జరిగింది.ఆయనతోపాటు కౌన్సిలర్లు నంద్యాల వైఎస్ఆర్సిపి నాయకులు కిరణ్, లక్షి నారాయణ యాదవ్, దాలమిల్ అమీర్, దాదా బాయి, భాష తదితరులు పాల్గొనడం జరిగింది.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**ఆత్మకూరు నవంబర్3 .పల్లె వెలుగు న్యూస్** అనారోగ్యాలపాలైఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారంవేల్పనూరు గ్రామంలో స్వగృహం నందు10,మంది లబ్ధిదారులకు రూ. 6 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడునిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గడపగడపకు తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేరవేస్తుందనితెలిపారు,

## అహోబిలంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 3పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ మండలం సమస్యత్మకగ్రామమైన అహోబిలంలో ఆదివారం ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కార్డెన్ సర్చ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని అనుమానాస్పద ఇళ్లల్లో విస్తృత సోదాలను నిర్వహించారు ఆళ్లగడ్డ రూరల్ సీఐ కంబగిరి రాముడు రూరల్ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇద్దరు సిఐలు 10 ఎస్ఐలు 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ కంబగిరి రాముడు మాట్లాడుతూ డీఎస్పీ రవికుమార్ ఆదేశాల మేరకు అహోబిలంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించామని అనుమానాస్పద వ్యక్తులు గాని అసాంఘిక కార్యక్రమాలు ఎవరైనా చేస్తే వదిలే ప్రసక్తి ఉండదని కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

## మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కిరాక్ సీత



**నంద్యాల బ్యూరో. నవంబర్ 03 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక నూనెపల్లెకు చెందిన బిగ్ బాస్ 8 కంటెస్టెంట్ కిరాక్ సీత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు కలవడం జరిగింది . బిగ్ బాస్ లో ఆట ఆడేటప్పుడు మద్దతు తెలిపినందుకు మంత్రి ఫరూక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## గుండెపోటుతో వ్యక్తి మృతి

**పాములపాడు నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని మద్దూర్ మజార గ్రామమైన కృష్ణానగర్ లో కే భజరయ్య అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు రోజు లాగానే నిద్ర లేచిన తర్వాత కాల కృత్యాలు పూర్తి చేసుకుని మంచంపై కూర్చొని ఉండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేసిన మంత్రి సవిత



**అనంతపురం చీఫ్ బ్యూరో నవంబర్ 3 .పల్లె వెలుగు న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం ఆర్ మరువపల్లి వద్ద ఉన్న ఎం జె పి స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు ,పెన్నులుమంత్రి సవిత పెనుగొండ టిడిపి పరిశీలకులు జి నరసింహారావు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ నన్ను కలవడానికి వచ్చిన వారు పూలమాలు బొకేలు వద్దని చెప్పగా గత నాలుగు నెలల నుండి నన్ను కలిసేందుకు వచ్చిన వారు నోటు పుస్తకాలు పెన్నులు అందజేయగా నేడు ఆ పుస్తకాలన్నీ మహాత్మ జ్యోతిబాపూలే లోని విద్యార్థులకు మంత్రి సవితఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు జి నరసింహా రావు ప్రధమ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. నియోజకవర్గంలోని రొద్దం గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు ఆంధ్రుల ఆరాధ దైవం స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయడానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పెనుగొండ నియోజకవర్గం పరిశీలకులు జి నరసింహారావు తో కలిసి భూమి పూజ నిర్వహించారు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు



చేయడం హర్షనీయమని నాటి తరానికే కాక నేటి తరానికి యుగపురుషుడు రామారావు అన్నారు ఆశయ సాధనకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి పార్టీ నందమూరి అభిమానులు మండల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్ర పవిత్రత ప్రతిష్టతకు భంగం కలిగిస్తే సహించం

### క్షేత్ర పరిసరాలలో అనాధికారిక పూజలు ఎవ్వరు చేయకూడదు. -మళ్లీ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలి.

అనాధికార పూజలు చేసిన వారపై కఠిన చర్యలు తీసుకోవాలి. -ఈ విషయంపై ముఖ్యమంత్రిని కలిసి విచారణ చేయాలని కోరతాం -కాకనూరు శారదాపీఠం పీఠాధిపతి... శివయోగేంద్ర సరస్వతి కొత్తపల్లి: నవంబర్ 03 నంది పత్రిక) రాష్ట్రంలో ఎంతో పవిత్రమైన ఏకైక సరస్వతి ఆలయంగా పేరుగాంచిన కొలనుభారతి దేవి క్షేత్ర పవిత్రతకు, ప్రతిష్టతకు భంగం కలిగిస్తే సహించేది లేదని అటువంటి వారిని వదిలి పెట్టమని కాకనూరు శారదాపీఠం పీఠాధిపతి శివ యోగేంద్ర సరస్వతి హెచ్చరించారు. ఆదివారం ఆయన కొలనుభారతిదేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శుక్రవారం సాక్షి పత్రికలో ప్రచురితమైన పూజల కలకలం శీర్షికను చూసి ఆలయాన్ని సందర్శించి పూజలు



జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పవిత్రమైన పుణ్యక్షేత్రమైన అమ్మవారి ఆలయ పరిసరాల్లో అనాధికారిక పూజలు ఎవ్వరు చేయకూడదన్నారు. మళ్లీ ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అక్కడున్న సిబ్బంది ఆలయాధికారులే చూసుకోవాలని చెప్పారు. అమవాస్యరోజు పూజలు ఏలా చేస్తారని, ఎటువంటి పూజలు చేశారని అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. ఇటువంటి అనాధికారిక పూజలు చేసిన వారపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ ఉన్నతాధికారులు, మినిస్టర్ను. ముఖ్యమంత్రిని కలసి విచారణ జరిపించి నిజాలు నిగ్గుతేల్చాలని కోరతామన్నారు. ఆలయ ప్రతిష్టను కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. క్షేత్రాన్ని



పరిరక్షించుకోవడం, పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. వచ్చిన భక్తులపట్ల దుప్రవర్తనతో నడుచుకోకూడదన్నారు. భక్తులనుంచి పూజల పేరుతో అధిక డబ్బులు వసులు చేస్తే అమ్మవారి అగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అమ్మవారికి ఇంటినుంచి నైవేద్యం తెచ్చి పెట్టకుండా అమ్మవారి సన్నిధిలోనే నివేధన జరపాలని సూచించారు. క్షేత్రంలో లైట్లు, ఫ్యాన్లు, లేకపోతే ఏ అధికారి తెలిపి ఏర్పాటు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. సీసీ కెమెరాలు ఎందుకు పనిచేయడంలేదని. ఎన్ని సార్లు రీపేర్లు వస్తాయని సిబ్బందిని ప్రశ్నించారు. ఏదీఏమైనప్పటికి అనాధికారిక పూజలపై త్వరలో ఓ కమిటీ వేసి విచారణ చేసి, నిజాలు బయట పెట్టాలని ఉన్నతాధికారులను కోరతాం అన్నారు. ఆయనతోపాటు విశ్వహిందు పరిషత్ నాయకులు వాసుదేవ రెడ్డి ఉన్నారు.

## కార్తీక మాసం ప్రారంభ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం.



**బేతంచెర్ల నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్**

కార్తీక మాసం ప్రారంభం ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ధర్మవరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం బేతంచర్ల మండలం లోని గొర్లగుట్ట గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలోదీపాలువెలిగించడం - అందులోని జ్ఞానం ప్రతి తెలుసుకోవాలి అన్నారు.

అనంతరం వీరు మాట్లాడుతూ దీపం వివరణ గురించి ప్రమిద మనిషి శరీరం మట్టి తో సమానం అని మట్టి ప్రమిద లను వాడే వారని రెండు వత్తులు అనగా జీవాత్మ,ఆత్మ ల కలయికకు గుర్తువత్తులు వెలిగించే నిప్పు, గురువు ఇచ్చే జ్ఞానాగ్ని కి గుర్తు అని నూనె -మనిషి జీవితంనకు,జన్మ కు కారణమైన కర్మ ను ఇక్కడనూనెగాభావించాలని తెలిపారు. దీపం వెలుగుట అంటే గురువు ఇచ్చిన జ్ఞానాగ్ని ఆరిపోకుండా



వెలిగేలా ఉండాలిఅంటే,జీవుడు ఆత్మ తో యోగం అవ్వాలని,అందుకే రెండు వత్తులను పెన వేసి ఉంచుతారు అని తెలిపారు రెండు వత్తులు కాలిపోవుట, ప్రమిద లో నూనె అయిపోయి రెండు వత్తులు కాలి పోయినప్పుడు మట్టి ప్రమిదలను పారవేయాలన్నారు. అంటే మనిషి కి కర్మ అయిపోతే చనిపోతాడు. అలాగే యోగ సాధన వలన యోగాగ్నిలో కర్మ కాలిపోతే జీవాత్మ మోక్షం పొందును. మనిషి తల లో కర్మ అనే నూనె అయిపొతే ఇక జీవుడు ఆ శరీరం విడిచి పెట్ట వలసిందేవిడిచి పెట్టాలి. అపుడు ఆ దేహంలో ఇక జీవం లేదు అని, మట్టి ప్రమిద లను మట్టి లో కలిపి వేసేవారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ధర్మ వరం కమిటీ అధ్యక్ష్యులు, సభ్యులు రామాంజినేయులు,

మద్దిలేటి,వెంకటేశ్వర్లు,మనోహర్ , అనిల్,జయస్వరి,మద్దమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కూటమి నాయకుల మధ్య సమన్వయంతో జిల్లా అభివృద్ధి చేపట్టాలి





### -మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 03 . పల్లె వెలుగు న్యూస్** ):నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకుల సమావేశం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు ఇన్చార్జ్ మంత్రివర్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు . సమావేశంలో సాగునీటి సంఘాల ఎన్నికలు, కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, నియోజకవర్గాల వారీగా కూటమి నాయకుల మధ్య సమన్వయం, జిల్లా అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలు, దేవాలయ పాలకమండళ్ళు, ఏఎంసీ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవుల భర్తీ, అధ్యక్షులు వారి అనుమతి తో ఇతర అంశాలు అజెండాగా సమావేశం సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖా మాత్యులు పొంగూరు నారాయణ, పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కావలి శాసనసభ్యులు దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి, కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు వేములపాటి అజయ్ కుమార్, నూనె మల్లికార్జున యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం మీకోసం – ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్** నవంబర్ 4 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**గమనిక:** అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## సంగమేశ్వరంలో రెండవ రోజు పూజలు

**కొత్తపల్లి: నవంబర్ 03పల్లె వెలుగు న్యూస్** :మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరంలోని ఉమామహేశ్వరాలయంలో కార్తీక మాసం రెండవ రోజు పూజలు ఆదివారం జరిగాయి. కార్తీక శుక్ల ద్వితీయ రోజు లలితా దేవి అమ్మవారికి, శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతీ వంటి విశేష పూజలను ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ నిర్వహించారు. రెండవరోజుకావడంతో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చారు. అనంతరం ఆకాశాదీపోత్సం కార్యక్రమం నిర్వహించారు.

## జాగ్రత్తలు తీసుకోండి.

**కొత్తపల్లి: నవంబర్ 03 .పల్లె వెలుగు న్యూస్** :కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పురోహితులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ ఎం.కేశవ అన్నారు. ఆదివారం మండలంలోని సంగమేశ్వరం ఎగువ పుష్కరఘాట్వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయాన్ని సందర్శించారు. చుట్టూ పరిసరాలను, కృష్ణానది జలాలను, పుష్కరఘాట్ను పరిశీలించారు. అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చేపట్టవల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఆయన వెంట పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ, కానిస్టేబుల్ హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కుటీర పరిశ్రమను ప్రారంభించిన వేల్పుల ఆనంద్ కుమార్

## యువత స్వశక్తితో రాణించాలి



**పాములపాడు నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న, నిరుద్యోగ యువతీ,యువకులు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని, స్వయం ఉపాధి పొందాలని సెంట్రల్ కస్టమ్స్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాములపాడులోని, గట్టు.శంకర్ గౌడ్ మినీ ఇండస్ట్రీ (టీ కప్పుల, ప్లేట్ల తయారీ కుటీర పరిశ్రమ)ను సెంట్రల్ కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్(ఐఆర్ఎస్)కు పాములపాడు శ్రేయోభిలాషి గట్టు. శంకర్ గౌడ్ (ఇండస్ట్రీ) ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గట్టు శంకర్ గౌడ్ పాములపాడులో ఈ ఫ్యాక్టరీని ప్రారంభించి 22 కుటుంబాలకు జీవనోపాధిని కల్పించడం చాలా గొప్ప విషయం అన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తులో ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా, స్వతహాగా నూతన వ్యాపార రంగంలోకి ప్రవేశించి, చిన్నచిన్న సంస్థల స్థాపించి పది మందికి ఉపాధి చూపాలన్నారు, అటువంటి వారికి తనవంతుగా సహాయ, సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేయడం జరిగింది. పాములపాడు మండలం, జూపాడుబంగ్లా పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల. సంజీవరాయుడు, మహానంది రెడ్డి, ఎల్లగౌడ్, సిద్దుగౌడ్, వినోద్ కుమార్, లింగేశ్వర్ గౌడ్, మల్లయ్య, కిట్టు, మనీ, ముద్రగడ శ్రీనివాసరావు, సుధాకర్, దినేష్, దక్క.శ్రీకాంత్, రాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల సీఐ, ఎస్ఐలు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్.



**బేతంచెర్ల నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల సీఐ వెంకటేశ్వర రావు, ఎస్ఐ రమేష్ ఆదివారం నాడు మండల పరిధిలోని గ్రామాల లో ఉన్న రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ గ్రామాలలో గానీ, పట్టణంలో గానీ ఎటువంటి అల్లర్లు స్పృష్టించినా, అసాంఘికచర్యలకు,చట్ట వ్యతిరేక చర్యలకు, ఘర్షనలకు పాల్పడిన, ఎంతటి వారినైనా,ఎటువంటి విధంగా ఉపేక్షించేది ఉండదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని 27 మంది రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

# పొదుపు మహిళలకు తగు సూచనలు తెలుపుతున్న అడ్డాకుల శ్రీనివాస్..



బనగానపల్లె పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసు ఆవరణంలో డిఆర్ డిఏ వెలుగు కార్యాలయము నందు ఆదివారం డాక్యుమెంట్స్ మరియు మీటింగ్ మినిట్స్ వెరిఫికేషన్ , రికవరీ విధానాలు గురించి తెలియజేయడమైనదని ఏబీఎన్ డాక్టర్ అడ్డాకుల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఈదుగా నగరంలోని మూడు స్వయం సహాయక సంఘాలకు 30 లక్షల రూపాయలు స్టేట్ బ్యాంకు నుండి రుణాలు మంజూరు కావడంతో డాక్యుమెంట్స్ మరియు మీటింగ్ మినిట్స్ వెరిఫికేషన్ చేస్తూ రికవరీ విధానాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే మహిళలు ఆర్థికంగా ఎదగాలని తగు సూచనలు చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి కూడా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ , పొదుపు మహిళలు ,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# విద్యుత్ దీపకాంతులతో విరాజిల్లుతున్న మహానంది క్షేత్రం

**మహానంది నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్**

నంద్యాల జిల్లా ప్రముఖ శైవక్షేత్రం మహానంది విద్యుత్ దీపాకాంతులతో కొత్త శోభను సంతరించుకుంది.కార్తీకమాసం సందర్భంగా మహానంది ఆలయం గోపురాలు,క్షేత్ర పరిసరాలు,సుపథ మండపాలకు చేపట్టిన విద్యుత్ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.దేవస్థానం అధికారులు సర్వంగ సుందరంగా విద్యుత్ దీప అలంకరణలు ఏర్పాటు చేశారు.





# శ్రీశైల దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం . నవంబర్ 03 . పల్లె వెలుగు న్యూస్** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఆదివారం రితుపర్ణ కూచిపూడి నాట్యాలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఆదివారంసాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతోంది,ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, భో... శంభో, ఆనందతాండవం, శంభోమహాదేవ, శివాష్టకం, జతిస్వరం తదితర గీతాలకు సి. హెచ్. నందపద్మ, అమృత, జయసాత్విక, దాక్షయణి, రాగమయి, సునందిని, పల్లవి, స్నేహ తదితరులు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది.అలాగే రెండవ కార్యక్రమంలో భాగంగా సి. హెచ్.వి.యస్.ఆర్.కె. ఆనంద్ మరియు వారి బృందం, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.








# కార్తీకమాసోత్సవాలు



**శ్రీశైలం నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్** కార్తీకమాసంలో మొదటి ఆదివారమైన (03.11.2024) భక్తులు వేకువజాము నుండే ఆలయాన్ని సందర్శిస్తున్నారు.

**దర్శనం ఏర్పాట్లు**

కార్తీకమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**దర్శనం ఏర్పాట్లు**

వేకువజామున గం.3,00లకు ఆలయద్వారాలు తెరచి, ప్రాత:కాల పూజల అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంకాలం గం. 4,00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగుతాయి.

**రెండు విడతలుగా ఆర్జిత రుద్రహోమం, మృత్యుంజయహోమాలు జరిపించబడుతాయి.**

అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు (కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల. చేయబడింది.







# అండాళమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాలు

**మంచిర్యాల, నవంబరు 3** : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూముల కబ్జా పరిపాటిగా మారింది. స్థలంలో మొదట తాత్కాలిక గుడిసెలు వేసి అదును చూసి పక్కా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. పట్టణంలోని అండా ళమ్మ కాలనీలో ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతోంది. అండాళమ్మ కాలనీ జిల్లా కేంద్రానికి శివారులో ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న చోటా, మోటా నాయకులు గుట్టుచప్పుడు కాకుండా స్థలాలను చేజిక్కించుకుంటున్నారు. ఒక్కొక్కరు ఐదారు చోట్ల స్థలాలను ఆధీనంలో ఉంచుకోవడం గమనార్హం.

**పేదలకు నివాస స్థలాల కోసం...**

మాజీ ఎమ్మెల్యే, దివంగత గోనె హన్మంతరావు సొంత స్థలాన్ని పేద ప్రజల నివాస స్థలాల కోసం 40 సంవత్సరాల క్రితం రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిం చారు. అప్పటి నుంచి ఆ స్థలం ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లింది. ఇంటి స్థలాలు లేని, పేద ప్రజలకు అధికారులు పట్టాలు అందజేశారు. వారంతా శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో హన్మంతరావు అతని తల్లి అండాళమ్మ పేరును కాలనీకి పెట్టారు. అనంతరం విద్యుత్ సౌకర్యం, తాగునీరు, సీసీ రోడ్లు వేయడంతో కాలనీ రూపురేఖలు మారాయి. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కింద కాలనీ ఉండగా, ప్రస్తుతం అక్కడ శాశ్వత నిర్మాణాలతోపాటు బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి.

**విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు...**

అండాళమ్మ కాలనీ అభివృద్ధి చెందడంతో కబ్జాదారుల కళ్లు అక్కడి భూములపై పడ్డాయి. కాలనీలో ఉన్నవి ప్రభుత్వ స్థలాలే కావడంతో కబ్జాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కాలనీలో దర్శనమిస్తున్న నిర్మాణాల్లో చాలా వాటికి ఎలాంటి పట్టాలు, ఇంటి నిర్మాణ అనుమ తులు లేవు. అయినా ప్రతీ ఇంట్లో విద్యుత్ సౌకర్యం, మున్సిపల్ నల్లాలు ఉన్నాయి. అధికారుల అండతో అక్రమంగా ఇంటి నెంబర్లు, మీటరు, నల్లా కనెక్షన్లు పొందినట్లు తెలుస్తోంది.



**నాయకుల ముసుగులో అక్రమ విక్రయాలు...**

అండాళమ్మ కాలనీలో చోటామోటా నాయకులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. తమ ఆధీ నంలో ఉన్న ఒక్కో ప్లాట్‌కు రూ. లక్ష చొప్పున వసూలు చేస్తూ ఇతరులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అలా అక్రమ మార్గంలో ప్లాట్లు పొందుతున్న స్థానికులు కొందరు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం అదును చూసి తమ ఇళ్లను ఆనుకొని ఉన్న మిగతా ఖాళీ స్థలాలను కబ్జా చేసుకుంటున్నారు. అలా కబ్జా చేసిన స్థలంలో మేకల పెంపకం పేరుతో గుడిసెలు ఏర్పాటు చేస్తూ చేజిక్కించుకుంటున్నారు. కాలనీలో సుమారు వంద నుంచి రెండు వందల ప్లాట్ల వరకు అన్యాక్రాంతం అయినట్లు ప్రచారం జరుగుతోంది. కాలనీలో చదరపు గజం బహిరంగ మార్కెట్ ప్రకారం విలువ కనీసం రూ. 10వేలు పలుకుతోంది.

## హోరాహోరీగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు



**ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 3** ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలోని గిరిజనబాలికల ఆదర్శ పాఠశాల ఆవరణలో గడిగొప్పుల సదానందం(పీడీ) జ్ఞాపకార్థం జరుగుతున్న రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలికల హ్యాండ్‌బాల్ పోటీలు రెండోరోజు ఆదివారం హోరాహోరీగా సాగాయి. మధ్యాహ్నం వరకు లీగ్ మ్యాచ్‌లు జరుగగా ఈ మ్యాచ్‌లలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. మధ్యాహ్నం జరిగిన సెమీ ఫైనల్ పోటీల్లో కరీంనగర్‌పై ఆదిలాబాద్ జట్టు విజయం సాధించగా, రంగారెడ్డి జట్టుపై మహబూబ్‌నగర్ జట్టు గెలుపొందింది. గెలుపొందిన క్రీడాజట్లకు సోమవారం ఫైనల్‌పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో క్రీడాధికారి మీనారెడ్డి, పీడీలు, పీఈటీలు అరవింద్, సాగర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా ఆర్వోబీ

**-ఆర్వోబీపై అలుముకున్న అంధకారం**

**-మూలమలుపు వద్ద బోర్డులు లేక తంటాలు**

**కాగజ్‌నగర్ టౌన్, నవంబరు 3:** కాగజ్‌నగర్-ఈసుగాం వెళ్లే మార్గంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు మాత్రం ఇంతవరకు తేరుకోవటం లేదు. ప్రమాదాలు జరగకుండా ఈ మార్గం గుండా ఉన్న మూలమలుపుల వద్ద కనీసం బోర్డులు కూడా ఏర్పాటు చేయటం లేదు. రైల్వే ఓవర్ బ్రిడ్జిపై వీధిదీపాలు వెలుగకపోవటం కూడా మరో సమస్యగా ఉంది. నిత్యం ఈసుగాం-కాగజ్‌నగర్ మధ్య వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పెంచికల్‌పేట, బెజ్జూరు, మహారాష్ట్ర వెళ్లే మార్గం కూడా ఇదే కావటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. కాగా రెండేళ్లలో ఇప్పటివరకు పది రోడ్డు ప్రమాదాలు ఈ రహదారిపై చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. ట్రాఫిక్ ఉండడం, అతివేగంగా ప్రమాదాలకు కారణంగా తెలుస్తోంది. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు ఈ ప్రాంతాన్ని కనీసం యాక్సిడెంట్ జోన్‌గా కూడా గుర్తించటం లేదు. ప్రాణాలు పోతున్నా అధికారులకు పట్టడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ దారిపై ప్రమాదాలు నివారించాలంటే కనీసం ఆర్వోబీ ముందు, చివరి భాగంలో రెండు స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించే అవకాశాలున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రెండ్రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం కూడా కేవలం అతివేగం, అంధకారంతోనే జరిగినట్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు. కాగజ్‌నగర్ మండలం బోడెపల్లికి చెందిన ఎగ్గె మాధవ్(24) చింతగూడలో ఉన్న అతని బావతో కలిసి ఇంటికి వెళ్లుతున్న క్రమంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఎదురుగా వచ్చిన వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మాధవ్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అధికారులు ముందే స్పందించి ఉంటే తమ కొడుకు బతికే వాడని కుటుంబ సభ్యులు వాపోయారు. అలాగే ఈ బ్రిడ్జికి కొంతదూరంలో భట్టుపల్లి, ఈసుగాం చౌరస్తాలు ఉన్నాయి. రెండూ కూడా ప్రమాదకరంగా మూలమలుపుల్లో ఉన్నాయి. అతివేగం, వాహనాల రద్దీ ఈప్రాంతంలో ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



**అధికారులు స్పందించాలి..**

**-లెండుగురే శ్యాంరావు, బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్**

ఆర్వోబీ వద్ద తరుచూప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంతవరకు అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రమాదాలు జరిగి ప్రాణాలుపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఆర్వోబీకి మొదట, చివరి భాగంలో స్పీడ్‌బ్రేకర్లు నిర్మిస్తే కొంత మేలు జరుగుతుంది. అలాగే మితిమీరిన వేగంతో వచ్చే వాహనాల వారికి అపరాద రుసుము విధించాలి. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి.

## విద్యుత్‌ను న్యాయబద్ధంగా వినియోగించాలి

**అయిజలో వినతి స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు**



**అయిజ/అలంపూర్ చౌరస్తా, నవంబరు 3** : విద్యుత్‌ను న్యాయబద్ధంగా వినియోగించాలని ఏడీఈ నీలిగోవింద తెలిపారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అయిజ సబ్‌స్టేషన్‌లో వినియోగదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నీలి గోవింద మాట్లాడుతూ ప్రతీ ఇంటికి విద్యుత్ మీటర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అక్రమ విద్యుత్ వాడకం చట్టరీత్యా నేరం అన్నారు. ప్రస్తుతం మెరుగైన విద్యుత్, సేవలు అందిస్తున్నామన్నారు. ఫిర్యాదులు నేరుగా కార్యాలయంలో అందజేయాలని, అలా కాని యెడల హైదరాబాద్‌లోని విద్యుత్ వినియోగదారుల ఫోరం నందు ఫిర్యాతు చేయవచ్చు అన్నారు. ఇంటి ముందు విద్యుత్ తీగలు ప్రమాదభరితంగా వేలాడుతున్నాయని, వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు అందించాలని వినతులు వచ్చినట్లు తెలిపారు. అయిజ ఏఈ నరేంద్ర, గట్టు ఏఈ చెన్నయ్య, రాజోళి ఏఈ సందీప్, విద్యుత్ సిబ్బంది రామకృష్ణ, లైన్ ఇన్‌స్పెక్టర్ సర్వోత్తమ్, జార్జి పాల్గొన్నారు. అదే విధంగా అలంపూర్ చౌరస్తాలోని విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన వినియోగదారుల దినోత్సవ కార్యక్రమానికి ఉండవల్లి మండలం బొంకూరు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి, కన్యధారశాంతి పిర్యాదు చేశారు.

# మోదీ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలి




మోదీ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**- మక్తల్‌లో పార్టీ జిల్లా మహాసభలు**

**మక్తల్, నవంబరు 3 (**: కేదంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సీపీఎం నారాయణపేట జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, సాగుభూములు, ఇతరత్రా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరాటం చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని చెప్పి నేడు ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 300 రోజులు కావస్తున్నా రైతులకు రుణమాఫీ పూర్తిగా అమలు చేయడంలో విఫలం అయ్యిందన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని నమ్మబలికి ప్రజలను మోసం చేశారన్నారు. గ్యారెంటీలు అమలుపర్చకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. అంతకు ముందు మక్తల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సాగర్, జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి గోపాల్, నాయ కులు వెంకట్రాములు, ఆంజనేయులు, బలరాం, అంజయ్యగౌడ్, గోవిందరాజు, బాలప్ప, శివకుమార్, నరహరి, మొహ్మద్‌అలీ, మహేష్‌కుమార్‌గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ సదస్సులు

**- ఎస్ఈ సంజీవరెడ్డి**

**- విద్యుత్ వినియోగదారుల సదస్సుకు 52 ఫిర్యాదులు**



**నారాయణపేట, నవంబరు 3** ( సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ సదస్సులు నిర్వహిస్తున్నామని ఎస్ఈ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపేట విద్యుత్ జిల్లా కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు జరిగింది. సదస్సుకు ఎస్ఈ సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేస్తున్నార న్నారు. జిల్లాలోని మద్దూర్, దామరగిద్ద, నారాయణపేట మండలాల నుంచి 52 ఫిర్యాదులు వచ్చాయని, దశలవారీగా వాటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. బీకేఎస్ ఆధ్వర్యంలో నాయకులు పలు ఫిర్యాదులు చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అదికారులు జితేంద్ర, శ్రీనివాస్, మహేష్‌గౌడ్, సాయినాథ్‌రెడ్డి, విజయభా స్కర్, అనల్, బీకేఎస్ నాయకులు వెంకోబా, అనంత్‌రెడ్డి, బాలప్ప, ప్రభు, మల్లికార్జున్, వెంకటప్ప, లక్ష్మినారాయణ, విశ్వనాథ్‌రెడ్డి, బసప్ప, నర్సప్ప తదితరులున్నారు.

## దాబాల్లో మద్యం జోరు

**- బార్లను తలపిస్తున్న సిట్టింగులు**

**- పట్టించుకోని అధికారులు**

**అలంపూర్ చౌరస్తా, నవంబరు 3** : జాతీయ రహదారి వెంట ఉన్న ధాబాల్లో మద్యం విక్రయాలతో పాటు సిట్టింగులు జోరుగా కొనసాగుతున్నాయి. అలంపూర్ క్లస్టర్ పరిధిలో 15 వైన్స్ షాపులు, ఒక బార్ ఉంది. జాతీయ రహదారి సమీపం వెంట ఆరు వైన్స్ షాపులు ఉన్నాయి. గత నెల వరకు ఈ వైన్స్ షాపుల ద్వారా రోజుకు రూ.కోటికి పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. పెబ్బేరు నుంచి ఏపీ తెలంగాణ సరిహద్దు వరకు రెండు వైపులా సుమారు 20 ధాబాలు ఉన్నాయి. ఇందులో సగానికిపైగా ధాబాల్లో మద్యం విక్రయాలతో పాటు సిట్టింగులు ఏర్పాటు చేస్తున్నారు. ఇక అలంపూర్ చౌరస్తా, టోల్ ప్లాజా సమీపంలోని కొన్ని ధాబాలు మినీ వైన్స్ షాపులను తలపిస్తున్నాయి. సమీపంలో కర్నూలు నగరం ఉండటం, జాతీయ రహదారి వెంట ప్రయాణించే వాహనదారుల తాకిడితో మధ్యాహ్నం నుంచి ధాబాలు కిక్కిరిసిపోతుంటాయి.





కోదండాపురం, జల్లాపురం, ఉండవల్లి క్రాస్‌రోడ్డు, అలంపూర్ చౌరస్తా, టోల్‌ప్లాజా సమీపంలో ఉన్న ధాబాల్లో మద్యం విక్రయాలు, సిట్టింగులు జోరుగు నడుస్తున్నాయి. సీసాపై రూ. 30 అధికంగా విక్రయిస్తున్నారు. ధాబాల్లో మద్యం సేవించాలంటే కనీసం వంద నుంచి రూ. 300 బిల్లు చేయాలన్న నిబంధన సైతం అమలు చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ధాబాల్లో ఆహార ధరలు ఆకాశన్నంటుతున్నాయి. మొత్తానికి సిట్టుంగులు ఏర్పాటు చేసి ధాబాల యజమానులు సొమ్ము చేసుకుంటున్నా.. నిత్యం రోడ్డు వెంట తిరిగే అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే గాక ఇతరుల ప్రాణాలకు హాని కలిగిస్తున్నారు. ఇదీగాక దొంగతనాలు కూడా పెరిగాయి. ఆగస్టు 13 రాత్రి టోల్‌ప్లాజా వద్ద స్కందకాలనీలోకి వెళ్తున్న వీరేష్ అనే వ్యక్తిని ముగ్గురు దుండగులు దారిలో అడ్డగించి నగదు, వెండి ఆభరణాలు, మొబైల్ ఫోను దోచుకెళ్లారు. ఏపీలో నూతన మద్యం పాలసీ వచ్చినా.. కొన్ని బ్రాండ్లపై అక్కడ అధిక ధరలు ఉండటంతో ఇక్కడ ఇంకా ఏపీ మద్యం బాబుల రద్దీ తగ్గలేదు.



# ఎన్టీఆర్ బావమరిది నిశ్చితార్థం

బావమరిది, లక్ష్మీ ప్రణతి సోదరుడు యంగ్ హీరో నార్నే నితిన్ ) ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఆదివారం ఆయన నిశ్చితార్థం శివానితో జరిగింది. హైదరాబాద్‌లో ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో ఈ వేడుక జరిగింది. ఎన్టీఆర్, లక్ష్మీ ప్రణతి, అభయ్, భార్గవ్, వెంకటేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పారిశ్రామిక వేత్త నార్నే శ్రీనివాసరావు తనయుడు నార్నే నితిన్. ఎన్టీఆర్‌కు బావమరిదిగా హీరోగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. మ్యాడ్ సినిమాతో హీరోగా వెండితెరపై కనిపించారు. ఇటీవల ఆయన నటించిన ఆయ్ చిత్రం విడుదలై విజయం అందుకుంది.



హీరోయిన్స్‌ని ఎలా చూస్తున్నారంటే.. తాప్సీ వ్యాఖ్యలు

హీరోగా రాజ్‌కుమార్ హిరాణీ తెరకెక్కించిన 'డంకీ' () చిత్రంలో నటించినందుకు కాను తానేమీ అధిక చపారితోషికం తీసుకోలేదని తాప్సీ అన్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "సినీ పరిశ్రమలో ఎంతో కాలం ఉన్నా. భిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటా. రెమ్యునరేషన్ విషయంలో నటీనటుల మధ్య వ్యత్యాసం ఉంటుందని అందరికీ తెలుసు. 'జుడ్వా 2', 'డంకీ' ప్రాజెక్టుల్లో నటించినందుకు పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ అందుకున్నానని పలు అనుకుంటున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. సినీ పరిశ్రమలో హీరోయిన్స్‌ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చూస్తారు. మా సినిమాలో పెద్ద హీరో ఉన్నాడు. వేరే వాళ్లను ఎంచుకోవాల్సిన అవసరం ఏముంది అన్నట్లు కొంతమంది వ్యవహరిస్తుంటారు. మరికొంతమంది.. మేము మంచి సినిమా ఇచ్చి మీ కెరీర్‌కు సాయం చేస్తున్నాం.. డబ్బుదేముంది అన్నట్లు మాట్లాడతారు.

ఇలాంటి మాటలపై ప్రతిరోజూ పోరాటం చేస్తున్నా. కొన్ని సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించాలనే విషయాన్ని హీరోనే నిర్ణయిస్తారు. కొంతమంది హీరోలు ట్రెండింగ్‌లో ఉన్నవారిని ఎంచుకుంటారు.. ఇంకొందరు తమని డామినేట్ చేయని వాళ్లను తీసుకుంటారు" అని అన్నారు. ప్రస్తుతం తాప్సీ చేసిన వ్యాఖ్యలు బీటౌన్‌లో వైరల్ అవుతున్నాయి. అయితే రెమ్యునరేషన్ గురించి తాప్సీ మాట్లాడటం కొత్తేమీ కాదు. గతంలోనూ ఆమె చాలా సందర్భాల్లో రెమ్యునరేషన్‌లో వ్యత్యాసంపై మాట్లాడారు. "హీరోయిన్స్ అధిక మొత్తంలో డిమాండ్ చ్టేస్త సమస్యగా మారుతుంది. హీరో రెమ్యునరేషన్ పెంచితే అది అతని సక్సెస్‌గా అభివర్ణిస్తారు. రోజు రోజుకీ ఈ వ్యత్యాసం పెరుగుతుంది" అంటూ గతంలో అసహనం వ్యక్తం చేశారు.

## హీరోయిన్స్‌ని ఎలా చూస్తున్నారంటే.. తాప్సీ వ్యాఖ్యలు



హీరోగా రాజ్‌కుమార్ హిరాణీ తెరకెక్కించిన 'డంకీ' () చిత్రంలో నటించినందుకు కాను తానేమీ అధిక చపారితోషికం తీసుకోలేదని తాప్సీ అన్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ "సినీ పరిశ్రమలో ఎంతో కాలం ఉన్నా. భిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటా. రెమ్యునరేషన్ విషయంలో నటీనటుల మధ్య వ్యత్యాసం ఉంటుందని అందరికీ తెలుసు. 'జుడ్వా 2', 'డంకీ' ప్రాజెక్టుల్లో నటించినందుకు పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ అందుకున్నానని పలు అనుకుంటున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. సినీ పరిశ్రమలో హీరోయిన్స్‌ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చూస్తారు. మా సినిమాలో పెద్ద హీరో ఉన్నాడు. వేరే వాళ్లను ఎంచుకోవాల్సిన అవసరం ఏముంది అన్నట్లు కొంతమంది వ్యవహరిస్తుంటారు. మరికొంతమంది.. మేము మంచి సినిమా ఇచ్చి మీ కెరీర్‌కు సాయం చేస్తున్నాం.. డబ్బుదేముంది అన్నట్లు మాట్లాడతారు.

ఇలాంటి మాటలపై ప్రతిరోజూ పోరాటం చేస్తున్నా. కొన్ని సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించాలనే విషయాన్ని హీరోనే నిర్ణయిస్తారు. కొంతమంది హీరోలు ట్రెండింగ్‌లో ఉన్నవారిని ఎంచుకుంటారు.. ఇంకొందరు తమని డామినేట్ చేయని వాళ్లను తీసుకుంటారు" అని అన్నారు. ప్రస్తుతం తాప్సీ చేసిన వ్యాఖ్యలు బీటౌన్‌లో వైరల్ అవుతున్నాయి. అయితే రెమ్యునరేషన్ గురించి తాప్సీ మాట్లాడటం కొత్తేమీ కాదు. గతంలోనూ ఆమె చాలా సందర్భాల్లో రెమ్యునరేషన్‌లో వ్యత్యాసంపై మాట్లాడారు. "హీరోయిన్స్ అధిక మొత్తంలో డిమాండ్ చ్టేస్త సమస్యగా మారుతుంది. హీరో రెమ్యునరేషన్ పెంచితే అది అతని సక్సెస్‌గా అభివర్ణిస్తారు. రోజు రోజుకీ ఈ వ్యత్యాసం పెరుగుతుంది" అంటూ గతంలో అసహనం వ్యక్తం చేశారు.

## 'కంగువ' రిలీజ్‌పై సస్పెన్స్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'కంగువ' సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. అయితే ఈ సినిమా రిలీజ్‌ని ఆపాలంటూ రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కొట్టుకెక్కింది. ఈ కేసును మద్రాస్ హైకోర్టు స్వీకరించడంతో సినిమా రిలీజ్‌పై సస్పెన్స్ ఏర్పడింది.

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌కు శివ దర్శకత్వం వహిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హ్యూజ్ బడ్జెట్‌తో స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. అయితే ఈ సినిమా రిలీజ్‌ని ఆపాలంటూ రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కొట్టుకెక్కింది. ఈ కేసును మద్రాస్ హైకోర్టు స్వీకరించడంతో సినిమా రిలీజ్‌పై సస్పెన్స్ ఏర్పడింది.

ఒకవైపు సినిమా రిలీజ్ దగ్గుపడుతుండటంతో మూవీ ప్రమోషన్స్‌లో స్పీడ్ పెంచారు మేకర్స్. మరోవైపు హీరో సూర్య సినిమా ప్రమోషన్స్ ని తన భుజాల మీద వేసుకొని నడిపిస్తున్నారు. అయితే చిత్ర నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా తమ దగ్గర 99 కోట్లు అప్పుగా తీసుకున్నాడని, మరో 45 కోట్లు చెల్లించాలని మద్రాస్ కోర్టుని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఆశ్రయించింది. మిగతా డబ్బు మొత్తం చెల్లించేంత వరకు సినిమా రిలీజ్‌ని ఆపాలని పిటిషన్ దాఖలు చేసింది. ఇక పిటిషన్‌ని విచారించిన కోర్టు.. కేసును నవంబర్ 7కి వాయిదా వేసింది. దీంతో ఈ చిత్ర రిలీజ్‌పై సస్పెన్స్ ఏర్పడింది.


ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్, సాంగ్స్‌లతో ఆకట్టుకున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం భాషలతో పాటు హిందీలోనూ రిలీజ్ చేసేందుకు పాన్ ఇండియా మూవీగా 350 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఇక ఈ సినిమా రెండవ భాగాన్ని కూడా ప్లాన్ చేసినట్లు ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ తెలిపారు. సెకండ్ పార్ట్ 2027లో రిలీజ్ చేసేలా ప్లాన్ చేశామని నిర్మాత ప్రకటించారు.

## ఆన్'లక్కీ భాస్కర్' ఎవరో తెలుసా..

మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన హ్యాట్రిక్ చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రం మొదటి షో నుండే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకుని థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. అయితే ఈ సినిమాలో నటించే లక్కీ ఛాన్స్‌ని మిస్ చేసుకున్నాడు ఓ టాలీవుడ్ హీరో. ఇంతకీ ఆ ఆన్'లక్కీ భాస్కర్' ఎవరంటే..

దుల్కర్ సల్మాన్ హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'లక్కీ భాస్కర్' సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించారు. దీపావళి కానుకగా గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చిందీ ఈ చిత్రం. కథ, కథనం, దుల్కర్ నటన, సినిమా నడిచిన తీరును ప్రేక్షకులతోపాటు విమర్శకులు కూడా మెచ్చుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొలిరోజే రూ.12.7 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి ఈ సినిమా దీపావళి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అయితే దర్శకుడు వెంకీ అట్లూరి మొదట ఈ కథని నేచురల్ స్టార్ నానికి నేరేట్ చేశారట. ఈ కథ నానికి కూడా నచ్చేసింది. కానీ.. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నాని ఈ సినిమాని వదులుకోవాల్సి వచ్చింది. ఇక హిట్ మెషీన్ నాని మరో హిట్ మిస్ అయ్యాడని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ దీపావళికి రిలీజైన అన్ని సినిమాలు బ్లాక్‌బస్టర్లుగా నిలవడంతో టీఎఫ్ఐ (%ఖీ× ఝఅం%) ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే.. 1990ల సమయం అది. భాస్కర్ కుమార్.. ముంబై మగధ బ్యాంక్‌లో




క్యాషియర్‌గా ఉద్యోగం చేస్తుంటాడు. మధ్యతరగతి కుటుంబం, చాలిచాలని జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తుంటాడు. వస్తుందనుకున్న ప్రమోషన్ చేజారడంతో రూపాయి పెడితే రెండు రూపాయలు వచ్చే మార్గాలను ఎంచుకుంటాడు. తదుపరి అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా ప్రమోట్ అవుతాడు. మగధ బ్యాంక్‌లో ఆ జరిగిన స్కామ్ విచారణలో భాగంగా భాస్కర్ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ చూసి అధికారులు షాక్ అవుతారు. నెలకు రూ. 19,500 జీతం తీసుకునే ఉద్యోగి అకౌంట్‌లో రూ.వంద కోట్లు వుంటాయి. అవి ఎలా వచ్చాయి. మగధ బ్యాంక్‌లో జరిగిన స్కామ్ ఏంటి? ఈ స్కామ్‌కి హర్ష్ మెహ్రాకి ఉన్న సంబంధం ఏంటి? చివరికి స్కామ్ నుంచి భాస్కర్ గట్టెక్కాడా? అన్నది కథ.

## యాషికా ఆనంద్. బిజీ బిజీ




సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ నిత్యం ఫొటోషూట్లతో నెట్టింట రచ్చ రేపే బ్యూటీ యషికా ఆనంద్ కోలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతుంది.

హాట్ బ్యూటీ నటి యషికా ఆనంద్ (%ఝంప్త్రఱఖ ూఝఅఝఅం%) కోలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతుంది. మోడల్, బుల్లితెర నటిగా కెరీర్ ప్రారంభించిన యషిక 2016లో వచ్చిన 'ధురవంగల్ పత్తినారు ' అనే తమిళ మూవీతో సినీ రంగ ప్రవేశం చేసింది. 2018లో 'ఇరుట్టు అర్రైయిల్ మురట్టు' సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది. ఆపై నోటా సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది గానీ ఇక్కడ ఐడెంటిటీ తెచ్చుకోలేక పోయింది.

తర్వాత తమిళ బిగ్ బాస్ 2లోకి ఎంట్రీతో ఈ అమ్మడి తలరాత మారిపోవడమే కాక వీపరీతమైన పాపులారిటీ సంపాదించుకుంది. 2021లో 'బెస్టీ' చిత్రానికి గాను లాస్ వెగాస్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు సైతం గెలుచుకుంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే అ సుందరి ఫొటోషూట్లతోనే నెట్టింట రచ్చ రేపుతుంటుంది. నిత్యం తన హాట్ హాట్ ఫోటోలను పోస్ట్ చేస్తూ కుర్రాకారుకు నిద్రలేకుండా చేస్తోంది.

ఇదిలాఉండగా ప్రస్తుతం ఓ నాలుగైదు చిత్రాలతో యమ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ యషికా ఆనంద్ (%ఝంప్త్రఱఖ ూఝఅఝఅం%) తాజాగా మరో చిత్రానికి సైన్ చేసింది. ఈ మూవీలో యాషికా ఆనంద్ వైద్యురాలి పాత్రలో నటించనుంది. మాజీ సైనికోద్యోగి ఎం.ఏ.బాలా దర్శకత్వంలో రూపొందే ఈ చిత్రాన్ని ట్వింకిల్ ల్యాబ్స్ ప్రొడక్షన్స్ బ్యానరుపై ఆయనే నిర్మించనున్నారు. సంప్రదాయ పూజా కార్యక్రమంతో దీపావళి పండుగ రోజున చిత్రాన్ని ప్రారంభించారు.

రాంప్రసాద్ అనే వైద్యుడు హీరోగా నటిస్తుండగా మిస్టరీ థ్రిలర్ జానర్‌లో మూవీ రూపుదిద్దుకోనుంది. హీరోహీరోయిన్లు ఇద్దరూ వైద్యుల పాత్రల్లో కనిపించనున్నారు. డేవిడ్ భాస్కర్ ఛాయాగ్రహణం అందించే ఈ చిత్రానికి విపిన్ ఆర్ సంగీతం సమకూర్చనున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమా చెన్నై, దాని పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుకోనుంది.



## స్టార్ డైరెక్టర్ సూసైడ్‌లో ట్విస్ట్..

'మఠ', 'ఎద్దేలు మంజునాథ' సినిమాలతో కన్నడ ఇండస్ట్రీలో సంచలన విజయాలు అందుకున్న డైరెక్టర్ 'గురుప్రసాద్'. ఈరోజు ఆయన మదనాయకనహల్లిలోని తన నివాసంలో సూసైడ్ చేసుకొని కనిపించారు. దీంతో కన్నడ సినీ ఇండస్ట్రీలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ కేసును దర్యాప్తు చేసుకొని విచారణ చేపట్టినా పోలీసులు ఆసక్తికర విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. దీంతో అందరు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఇంతకీ ఏమైందంటే..

గురుప్రసాద్ మూడు లేదా నాలుగు రోజుల క్రితం సూసైడ్ చేసుకున్నట్లు తెలుస్తుంది. బాడీ కుళ్లిపోయి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకి సమాచారమిచ్చారు. అపార్ట్‌మెంట్‌ని భార్య సుమిత్ర సమక్షంలో తెరిసిన పోలీసులు వివిధ సాక్ష్యాలను సేకరించారు. గురుప్రసాద్ రక్తపు వాంతులు చేసుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఉరి వేసుకొని చనిపోయినట్లు ఆనవాలు కనిపిస్తున్నాయి. మద్యంలో విషం కలుపుకోవడంతో రక్తపు వాంతులు వచ్చినట్లు భావిస్తున్నారు. ఆ నొప్పి భరించలేక ఉరి



వేసుకొని ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన సూసైడ్ చేసుకున్న ఫ్లాట్‌ని సీజ్ చేసిన పోలీసులు విచారణను మరింత ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించడంతో ఫ్లాట్‌ని సీజ్ చేసిన పోలీసులు ఇతరులను లోపలి రాకుండా రెస్ట్రిక్ట్ చేసి ఆధారాలను సేకరించారు, శరీరంలో నుండి లిక్విడ్ లీకేజ్ కావడంతో శరీరం కుళ్లిపోయి దూర్వాసన వచ్చిందని ప్రాథమిక సమాచారం

'మఠ', 'ఎద్దేలు మంజునాథ' సినిమాలతో కన్నడ ఇండస్ట్రీలో సంచలన విజయాలు అందుకున్న డైరెక్టర్ 'గురుప్రసాద్'. కెరీర్ ఆరంభంలోనే మంచి సినిమాలతో తనదైన క్రేజ్ సంపాదించుకున్న ఈ డైరెక్టర్.. 'ఎద్దేలు మంజునాథ' సినిమాకి ప్రతిష్టాత్మక స్టేట్ అవార్డుతో పాటు ఫిల్మ్‌ఫేర్ అవార్డు సొంతం చేసుకున్నారు. పునీత్ రాజ్ కుమార్ నటించిన 'హుడుగరు', ఉపేంద్ర 'సూపర్ రంగా', 'విజిల్' సినిమాలకు ఆయన డైలాగ్స్ అందించారు. ఇక 'మఠ', 'ఎద్దేలు మంజునాథ','హుడుగరు', 'జిగర్తాండ', 'అనంతు వర్సెస్ నుస్రత్', 'బడవా రాస్కెల్', 'మైలారి' మొదలగు చిత్రాలలో నటుడిగా మెప్పించారు. పలు రియాలిటీ షోలకు జడ్జిగా వ్యవహరించారు. 52 ఏళ్లకే మరణించడంతో కన్నడ సినీ ఇండస్ట్రీ ప్రముఖులతో పాటు ఇతర ఇండస్ట్రీలకు చెందిన పలువురు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## కంగనా సినిమా రిలీజ్‌పై అంతర్జాతీయ రాజకీయాల ఎఫెక్ట్

కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' సినిమాను ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే విడుదల కావాల్సి ఉంది. కానీ.. సెన్సార్ వివాదాలతో ఇప్పటికి రిలీజ్ కాలేకపోయింది. తాజాగా ఈ సినిమాకి సెన్సార్ నుండి కాస్త రిలీఫ్ వచ్చింది అనుకున్న టైమ్‌లోనే మరో సమస్య ఎదురుపడింది. దీంతో ఈ సినిమా రిలీజ్ మరింత లేట్ అయ్యే అవకాశం ఉంది.

బాలీవుడ్ అగ్ర నటి, ఎంపీ కంగనా రనౌత్ (%ఖఅస్త్రఝఅఝ =ఝఅఝఛ్%) కాస్త విరామం తర్వాత స్వయంగా నటిస్తూ దర్శకత్వం వహించి నిర్మించిన చిత్రం ఎమర్జెన్సీ. 1975 నుంచి 1977ల మధ్యలో ఇందిరాగాంధీ ప్రభుత్వం అధికారంలో జరిగిన ఎమర్జెన్సీ (%జుఎవతీస్త్రవఅషఎ%) పరిస్థితుల నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించారు. కంగనా ఈ సినిమాలో ఇందిరాగాంధీగా నటించగా అనుపమ్ ఖేర్ (%ూఅబజూఖఎ ఖష్త్రవతీ%) జయప్రకాశ్ నారాయణ్‌గా, శ్రేయాస్ తల్పడే (%బాష్త్రతీవఝం ఝశ్రీజూఝనవ%) వాజపేయి పాత్రల్లో నటించారు. కాగా ఈ సినిమాను ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే థియేటర్లలోకి రావాల్సి ఉంది. కానీ.. సెన్సార్ వివాదాలతో ఇప్పటికి రిలీజ్ కాలేకపోయింది. తాజాగా ఈ సినిమాకి సెన్సార్ నుండి కాస్త రిలీఫ్ వచ్చింది అనుకున్న టైమ్‌లోనే మరో సమస్య ఎదురుపడింది. దీంతో ఈ సినిమా రిలీజ్ మరింత లేట్ అయ్యే అవకాశం ఉంది.

ఎట్టకేలకు సెన్సార్ కష్టాల నుండి బయటపడిన ఈ సినిమాకి కెనడాలో జరుగుతున్న ఖలిస్తాన్ ఉద్యమం ఎఫెక్ట్ పడింది. ఖలిస్తాన్ ఉద్యమం నేపథ్యంలో భారత్‌కి కెనడాకి మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇక ఇందిరాగాంధీ హత్యలో సిక్కుల పాత్రా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి సున్నితమైన సమయాల్లో ఈ సినిమాని ఇప్పుడే రిలీజ్ చేయకపోవడం బెటర్ అని మేకర్స్ భావిస్తున్నారని తెలుస్తోంది.

ఇక సెన్సార్ పరంగా ఇబ్బందులు నెలకొన్న విషయం తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో ఒక నిర్ణయానికి రావాలని ముంబై హైకోర్టు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఆదేశించింది. దీంతో ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా చిక్కులు తొలగలేదని భావిస్తున్నారు. చిత్రంలో తమని తక్కువగా చూపించారని.. విడుదలను అడ్డుకోవాలని ఒక వర్గం మధ్యప్రదేశ్ న్యాయస్థానాన్ని సంప్రదించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. వారి వాదనలను పరిగణలోకి తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు సూచించింది. మరోవైపు ఈ సినిమా విడుదలను నిలిపివేయాలని శిరోమణి అకాలీదళ్ పార్టీ కూడా సెన్సార్ బోర్డును కోరింది. చరిత్రకు సంబంధించిన వాస్తవాలను తప్పుగా చిత్రీకరించి ప్రేక్షకుల్లో ద్వేషాలను పెంపొందింపజ్జేసలా ఈ చిత్రం ఉందని లేఖ రాసింది. ఈ క్రమంలోనే కంగన, చిత్ర నిర్మాణసంస్థ జీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ముంబై హైకోర్టును సంప్రదించారు. సెన్సార్ సర్టిఫికేట్ ఇవ్వాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను తాము ఆదేశించలేమని ఇటీవల హైకోర్టు స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా తాము ఆదేశాలని ఇవ్వలేమని తెలిపింది. ఈ క్రమంలోనే విచారణ అనంతరం వారం రోజుల్లోగా ఒక నిర్ణయానికి రావాలని సెన్సార్ బోర్డుకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.